

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 434 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 16 జూలై 2025 | వెల : 4/-



# దూకుడు పెంచిన బీజేపీ

- స్థానిక సంస్థల ఎన్నికలపై వర్క్ షాపు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచేలా వ్యూహ రచన
- ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే, ముగ్గురు ప్రధాన కార్యదర్శులతో కమిటీ ప్రకటించే అవకాశం

హైదరాబాద్:

స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ దూకుడ పెంచింది. ఈ మేరకు ఘట్‌కేసర్ సమీపంలోని పీపీఆర్ కన్వెన్షన్‌లో వర్క్ షాపు నిర్వహించింది. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వర్క్‌షాపుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పదాధికారులు, జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచేలా వ్యూహ రచన చేస్తున్నారు. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే, ముగ్గురు ప్రధాన కార్యదర్శులతో కమిటీ ప్రకటించే అవకాశం ఉంది.



## ఏదో ఒకటి చేయాల్సిందే

- సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం
- సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోంది
- యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారు

## ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

- దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయి
- కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని
- ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయి
- ఐకార్ బయోలజిక్స్‌కొత్త యూనిట్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిశంకుస్థాపన



హైదరాబాద్

ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దు కుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం) ఐకార్ బయోలజిక్స్‌కొత్త యూనిట్‌కి శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ - మిగతా3లో



## సీఎంల భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదు

- కేంద్రానికి తెలంగాణ లేఖ.. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం
- బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవు
- చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తవన
- గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితం
- ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుంది



## ఆమెది ఆత్మహత్య కాదు.. భాజపా వ్యవస్థ చేసిన హత్య

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైంది
- 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది

## తెలంగాణకు కేంద్రం అన్యాయం చేయదు



- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలి
- బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలి
- బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయి
- రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదు

కరీంనగర్

తెలంగాణకు కేంద్రప్రభుత్వం అన్యాయం చేయ దని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటిం చారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. ఇవాళ(మంగళవారం) కరీంనర్‌లో - మిగతా3లో



## భూమిపైకి శుభాంశు శుక్లా

- అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు..
- వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు
- ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు షాక్



- రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు
- బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరిక

హైదరాబాద్

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు షాక్ తగిలింది. రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.క్షమాపణలు చెప్పని - మిగతా3లో



## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..

- 'పహల్గామ్'పై సంచలన నివేదిక
- పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగింది
- పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)చేసిన కుట్ర

# ఏదో ఒకటి చేయాల్సిందే..

**ఇంటర్నెట్ డెస్క్:** సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే..చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.
ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్



మాలవీయపై న్యాయవాది, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.

# భూమిపైకి శుభాంశు శుక్లా

**వాషింగ్టన్:** అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా నింగి నుంచి సగర్వంగా నేలకు తిరిగొచ్చాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు.. మరో ముగ్గురు సహచర వ్యోమగాములతో కలిసి సురక్షితంగా భూపైకి చేరుకున్నారు యాక్సియం-4 మిషన్ లో భాగంగా... అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు భూమిపైకి చేరుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 2.50 నిమిషాలకు కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్ అయ్యారు. డ్రాగన్ స్పేస్ క్యాప్స్‌లో భూమి మీదకు చేరుకున్నారు. వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



### ఐఎస్ఎస్ నుంచి ఘనంగా వీడ్కోలు

ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆ సందర్భంగా పరస్పర కౌగిలింతలు, కరచాలనాలు ముగిసిన అనంతరం వాతావరణం ఉద్వేగపూరితంగా మారింది. 18 రోజుల పాటు కలిసి గడిపిన క్షణాలను అందరూ ఆనందంగా నెమరేసుకున్నారు. ముఖ్యంగా శుభాంశు రుచి చూపిన క్యారెట్, పెసరపప్పు హల్వాను ఎన్నటికీ మర్చిపోలేమని సహచరులు చెప్పుకొచ్చారు.

### జూన్ 25న శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర ప్రారంభం

శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర జూన్ 25, 2025న ప్రారంభమైంది. అమెరికాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా శుక్లా బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. అక్కడ పైలట్ శుక్లా నేతృత్వంలోని గ్రూప్ మొత్తం 60 రకాల శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించింది. ఇందులో శుక్లా ఒక్కరే స్వయంగా 7 ప్రయోగాలు నిర్వహించారు.

### ఐఎస్ఎస్‌లో 60కి పైగా ప్రయోగాలు

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో 18 రోజులు గడిపింది. ఆ క్రమంలో 60 కీలక ప్రయోగాలు చేపట్టింది. అంతరిక్షంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై శుక్లా అధ్యయనం చేశారు. మానవ జీర్ణవ్యవస్థ ఖగోళంలో ఎలా పని చేస్తుందనే అంశంపై భారత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక వీడియోను ఆయన రూపొందించారు.
దాంతోపాటు నలుగురు వ్యోమగాముల బృందం తమ మానసిక స్థితిగతులపైనా ప్రయోగాలు చేసి చూసింది. ఆ క్రమంలో ఫ్లోటింగ్ వాటర్ బబుల్ తయారు చేసి అందులో గడిపింది. అది అద్భుతమైన అనుభవమని శుభాంశు గుర్తు చేసుకున్నారు. "ఐఎస్ఎస్‌లో ప్రతి క్షణాన్నీ పూర్తిగా ఆస్వాదించా. ముఖ్యంగా కిటికీ పక్కన కూచుని కిందకు చూడటాన్ని. బహుశా నా జీవితంలోకెల్లా అత్యంత అద్భుతమైన అనుభూతి అది" అని చెప్పారు. అంతరిక్షంలో వ్యవసాయం దిశగా కూడా వ్యోమగాములు పలు కీలక పరీక్షలు జరిపారు.

### 76 లక్షల మైళ్లు..288 భూ ప్రదక్షిణలు

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో గడిపిన 18 రోజుల్లో భూమి చుట్టూ ఏకంగా 76 లక్షల మైళ్లకు పైగా ప్రయాణించింది. ఆ క్రమంలో 288 సార్లు భూప్రదక్షిణలు చేసింది.

### నవభారత శకమిది శుభాంశు భావోద్వేగం

భూమికి తిరుగు ప్రయాణమయ్యే ముందు శుభాంశు ఐఎస్ఎస్‌లో వీడ్కోలు ప్రసంగం చేశారు. 41 ఏళ్ల ముందు రాకేశ్ శర్మ రూపంలో తొలి భారతీయుడు అంతరిక్షంలో కాలు పెట్టిన క్షణాలను, అక్కడినుంచి భారత్ కనిపించిన తీరును వర్ణించిన వైనాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. "మా తిరుగు ప్రయాణం సందర్భంగా ఈ రోజు ఆకాశం నుంచి భారత్ ఎలా కనిపిస్తుందో చూడాలని మా బృందమంతా ఉత్సాహపడుతోంది. నేటి భారత్ ఘనమైన ఆకాంక్షల భారత్. నిర్భయ భారత్. సగర్వంగా తలెత్తుకుని సాగుతున్న భారత్. అందుకే నేడు కూడా నా దేశం మిగతా ప్రపంచమంతటి కంటే మిన్నగా (సారే జహా సే అచ్ఛా) కనిపిస్తోందని చెప్పగలను" అంటూ నాడు రాకేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలను శుభాంశు పునరుద్ఘాటించారు. అక్కడి సహచరులపై శుభాంశు ఈ సందర్భంగా ప్రశంసల జల్లు కురిపించారు. "ఈ యాత్ర ఇంత అద్భుతంగా సాగుతుందని జూన్ 25న ఫాల్కన్%-%9 రాకెట్ ద్వారా అంతరిక్షానికి పయనమయ్యే క్షణాల్లో నేనస్సలు ఊహించలేదు! ఇదంతా ఇదుగో, ఇక్కడ నా వెనక నుంచున్న ఈ అద్భుతమైన వ్యక్తుల వల్లే సాధ్యమైంది. ఈ యాత్రను మా నలుగురికీ అత్యంత ప్రత్యేకమైనదిగా మార్చింది వీళ్లే. అంకితభావంతో కూడిన ఇలాంటి అద్భుతమైన వృత్తి నిపుణులతో కలిసి పని చేయడం నిజంగా మరచి పోలేని అనుభూతి" అంటూ హర్షం వెలిబుచ్చారు.

# కుయ్యో..మొర్రో అంటున్న కెనడా, బ్రెజిల్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునన విధానాలు ఇటు అమెరికన్లతోపాటు అటు ప్రపంచ దేశాలకు నచ్చడం లేదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తీసుకుంటన్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. వాణిజ్యం విషయం లో విధిస్తున్న టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపుతోంది. తమకు అనుకూలంగా లేని, తమ మాట వినని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తున్నారు. తాజాగా బ్రెజిల్, కెనడాపై టారిఫ్ మోత మోగించాడు. కెనడాపై 35 శాతం సుంకం, ఇతర వాణిజ్య భాగస్వాములపై 15-20 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం కెనడాతో వాణిజ్య ఒత్తిడిని పెంచింది. ఇక బ్రిక్స్ సమావేశం, ప్రత్యేక కూటమి నేపథ్యంలో బ్రెజిల్‌పైనా 50 శాతం సుంకాలు విధించారు. దీంతో బ్రెజిల్‌లో అమెరికాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.డొనాల్డ్ ట్రంప్ కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 35 శాతం సుంకం విధించనున్నట్లు ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ సుంకం గతంలో విధించిన 25 శాతం సుంకం కంటే అధికం. కెనడా ప్రతీకార సుంకాలు విధిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఫెంటనిల్ డ్రగ్ దిగుమతులను నియంత్రించడంలో కెనడా విఫలమైందని, అమెరికా వాణిజ్య లోటును పెంచే వాణిజ్య విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఈ సుంకం కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. కెనడా ఎగుమతులలో 75 శాతం అమెరికాకు వెళ్తుంది. ట్రంప్ ఈ చర్య వాణిజ్య ఒప్పందాలను ఒత్తిడి చేయడానికి, ఫెంటనిల్ వంటి సమస్యలపై కెనడా నుంచి సహకారం రాబట్టడానికి ఒక వ్యూహంగా కనిపిస్తుంది.ఇక బ్రెజిల్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. దీంతో సావో పాలోలోని పాలిస్టా అవెన్యూలో వేలాది మంది




నిరసనకారులు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, నినాదాలతో ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ విధానాలను ప్రజల శత్రుత్వంగా అభివర్ణించిన నిరసనకారులు, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో విచారణకు సంబంధించి ట్రంప్ టారిఫ్‌లను రాజకీయ ఒత్తిడిగా భావిస్తున్నారు. 50 శాతం సుంకం బ్రెజిల్ ఎగుమతులను, ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ నిరసనలు ట్రంప్ వాణిజ్య విధానాలు కేవలం ఆర్థిక చర్యలు మాత్రమే కాక, రాజకీయ ఒత్తిడి సాధనంగా కూడా పనిచేస్తున్నాయని భావిస్తున్నారు.కెనడా ఇప్పటికే అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించింది. ట్రంప్ హెచ్చరికల ప్రకారం, కెనడా మరిన్ని సుంకాలు విధిస్తే, అమెరికా టారిఫ్‌లు మరింత పెరుగుతాయి. బ్రెజిల్ కూడా ప్రతీకార సుంకాలను పరిశీలిస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో అస్థిరతను పెంచనుంది. ఈ టారిఫ్‌లతో అమెరికా వినియోగదారులకు వస్తువుల ధరలు పెరగడం, ఆటోమొబైల్, ఉక్కు, అల్యూమినియం వంటి పరిశ్రమలపై ప్రభావం పడనుంది. ఇది వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది.

## రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు



**ఢిల్లీ:** భారత్ జోడోయాత్రలో నమోదైన కేసులో భాగంగా ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరైంది. భారత్ జోడోయాత్రలో ఇండియన్ ఆర్మీని కించపరిచే విధంగా రాహుల్ వ్యాఖ్యలు చేశారనే పరువు నష్టం కేసులో ఆయనక లక్నో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిలోభాగంగా రూ. 20 వేల పూచీకత్తు, రెండు బాండ్లు సమర్పించారు రాహుల్ గాంధీ న్యాయవాదులు. ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది కోర్టు. 2022, డిసెంబర్ 16వ తేదీన భారత్ జోడో యాత్రలో భాగంగా భారత్ ఆర్మీ సైనికుల్ని రాహుల్ కించ పరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంక్ శ్రీవాస్తవ తరఫను వివేక్ తివారీ అనే న్యాయవాది రాహల్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఇండియన్ ఆర్మీని రాహల్ కించపరిచారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను చైనా ఆర్మీ కొడుతున్నా భారత్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ జోడోయాత్రలో ప్రశ్నించారు. ఎల్‌వోసీ వెంబడి చైనా చర్యలకు భారత్ ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని నిలదీశారు. ఈ వ్యాఖ్యలపైనే రాహుల్‌పై కేసు నమోదైంది. భారత్ ఆర్మీని కించపరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. అదే సమయంలో దేశంలోని పలు చోట్ల రాహుల్ గాంధీపై ప్రత్యర్థి పార్టీలు రాజకీయ పిటిషన్లు దాఖలు చేశాయి. మరొకవైపు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాందీకి ఈ జనవరిలో ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సుప్రీంకోర్టు స్టే విధించింది. 2019లో లోక్‌సభ ఎన్నికల సమయంలో జార?ండ్‌లోని చైబాసా పట్టణంలో బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన హంతకుడు అని మండిపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకుడు నవీన్ ఝా 2019లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఆమెది ఆత్మహత్య కాదు..
## భాజపా వ్యవస్థ చేసిన హత్య

**ఇంటర్నెట్‌డెస్క్:** లెక్చరర్ వేధింపులు భరించలేక కాలేజీ ప్రాంగణంలో నిప్పంటించుకొన్న యువతి మూడు రోజులు మృత్యువుతో పోరాడి మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య అని భాజపాపై మండిపడ్డారు. బాధితురాలిని



రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైందంటూ రాహుల్ మంగళవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది. అందుకు, ఆమెకు న్యాయం చేయడానికి బదులు.. బెదిరించి, హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే భాజపా వ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తాను నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య. మోదీజీ ఒడిశా లేదా మణిపుర్‌లో అయినా.. దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా?. దేశానికి మీ మౌనం అవసరం లేదు. వీటన్నింటికీ సమాధానాలు కావాలి. భారతదేశ మహిళలకు భద్రత, న్యాయం కావాలి' అని రాహుల్ రాసుకొచ్చారు. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న బాధిత విద్యార్థిని విభాగాధిపతి సమీర్‌సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తన మాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎలాంటి పురోగతి కన్పించలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధిత విద్యార్థిని కాలేజీ క్యాంపస్‌లోనే నిరసన చేపట్టింది. ఈక్రమంలోనే జూన్ 12న ఒక్కసారిగా ప్రిన్సిపల్ కార్యాలయానికి పరుగెత్తిన ఆమె.. అక్కడే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. తోటి విద్యార్థులు ఆమెను రక్షించే ప్రయత్నం చేశారు. అనంతరం బాధితురాలిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా సోమవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయింది.

## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగిందని, ఇది పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)చేసిన కుట్ర అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. కాగా ఈ ఉగ్రదాడి అనంతరం మే 7న పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత్ 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రతీకార దాడులు చేపట్టింది. పహల్గామ్ దాడికి విదేశీ ఉగ్రవాదులను మాత్రమే మోహరించాలని, పూర్తి గోప్యతను పాటించాలని, కశ్మీరీ ఉగ్రవాదులను తీసుకోవద్దని ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ .. లష్కర్ కమాండర్ సాజిద్ జట్‌కు నిర్దిష్ట ఆదేశాలు ఇచ్చిందని భద్రతా వర్గాలు తెలిపాయి. కొంతకాలంగా జమ్ముకశ్మీర్ ఉంటున్న విదేశీ ఉగ్రవాదుల ప్రమేయంతో ఈ దాడులకు పాల్పడాలని కూడా వారు సూచించారని సమాచారం. స్థానిక ఉగ్రవాదులు ఈ ఘటనలో పాల్గొనలేదని ఒక సీనియర్ అధికారి టైమ్స్ ఆఫ్ ఇండియాకు తెలిపారు. నిషేధిత లష్కరే తోయిబా సంస్థకు ప్రాక్సీ గ్రూప్ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ పహల్గామ్ దాడికి బాధ్యత వహించింది. దాడి చేసిన ఇద్దరూ పాకిస్తాన్ జాతీయులుగా భద్రతా దళాలు గుర్తించాయి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే ఆరోపణలతో ఇద్దరు స్థానికులను అరెస్ట్ చేశారు. మే 7న 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ ఈ ఉగ్ర దాడికి ప్రతిస్పందించింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బాంబు దాడులు చేసి, వందమంది ఉగ్రవాదులను అంతమొందించింది.

# సీఎంల భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదు

**హైదరాబాద్/న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల్లో నీటి వివాదం కొత్త మలుపు తిరిగింది. బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం షాకిచ్చింది. ఈ ప్రాజెక్టుపై చర్చకు ససేమీరా చెబుతూ కేంద్ర ప్రభుత్వానికి తాజాగా ఓ లేఖ రాసింది. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో రేపు(జూలై 16, 2025) అత్యున్నత స్థాయి సమావేశం జరగాల్సి ఉంది. ఇందులో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనాల్సి ఉంది. ఇందులో గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, పర్యావరణ అనుమతులు, జల వివాదాలు ప్రధాన అంశాలు చర్చిస్తారనే ప్రచారం తెర మీదకు వచ్చింది. ఈ క్రమంలో..




గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే రేపటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న (బుధవారం) సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తిభవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదా వేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది. ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది.

ఇప్పటివరకు బనకచర్ల ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవు. బీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, ఈఏసీలు సైతం అభ్యంతరాలు తెలిపాయి. చట్టాలను, ట్రిబ్యునల్ తీర్పును ఉల్లంఘించే బనకచర్లపై రేపటి సమావేశంలో చర్చించాల్సిన అవసరం లేదు. ఇతర అంశాలపై చర్చి?స్తేనే మీటింగ్‌కు వస్తామని తెలంగాణ ప్రభుత్వం లేఖ ద్వారా కేంద్రానికి స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల నడుమ బనకచర్ల ప్రాజెక్టు వివాదాస్పందంగా మారింది తెలిసిందే. ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి వరద జలాలను రాయలసీమకు మళ్లించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనను తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో రేపటి చర్చలు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారానికి కీలకంగా మారే అవకాశం ఉందని అంతా భావించారు. అయితే తెలంగాణ ప్రభుత్వ తాజా లేఖతో జరగబోయే పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

### తెలంగాణ అభ్యంతరాలు

ప్రాజెక్టు రాష్ట్ర విభజన చట్టానికి విరుద్ధమని వాదన

గోదావరి ట్రైబ్యునల్ కేటాయింపులకు వ్యతిరేకంగా ఉందని అభిప్రాయం

నాగార్జునసాగర్ వాడకాన్ని తప్పుబడుతూ, పర్యావరణ నష్టం గురించి ఆందోళన

### ఏపీ వాదనలు

వర్షాకాలంలో సముద్రంలో కలిసిపోతున్న వరద జలాలను వినియోగించాలన్న ఉద్దేశం

రూ.80,000 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు ప్రతిపాదన

3 దశల్లో నిర్మాణం: పోలవరం ? బొల్లపల్లి ? బనకచర్ల

ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల ప్రతిపాదనలను కేంద్రం వెనక్కి పంపించివేసింది. ఈ ప్రాజెక్టుపై పర్యావరణ నిపుణుల కమిటీ అభ్యంతరాలు వ్యక్తం చేసిందని తెలిపింది. ఈ క్రమంలోనే గోదావరి వరద జలాల లభ్యతపై అధ్యయనం చేయాలని ఏపీ ప్రభుత్వానికి సూచించింది.

## సొంత జిల్లాకు మంత్రి దూరం

# పాపం ..వివేక్

**అదిలాబాద్**



రాష్ట్ర మంత్రి అంటే రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లిరావచ్చు.. కానీ, ఓ మంత్రి మాత్రం తన సొంత పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో మాత్రం కాలు పెట్టలేకపోతున్నారు. కాదు.. కాదు.. కాలు పెట్టనివ్వడం లేదు. మంత్రి మా నియోజకవర్గంలోకి రావొద్దంటూ సొంత పార్టీ నేతలే హెచ్చరించడంతో మంత్రి అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇటీవలే కొత్తగా మంత్రి వర్గంలోకి వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్‌స్వామికి సొంత పార్టీ కాంగ్రెస్‌లో, పైగా సొంత జిల్లాలోనే తలనొప్పులు తప్పడం లేదు. ఎన్నికల వరకు వేరే పార్టీలో ఉన్న వివేక్ వెంకట్ స్వామి ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆయన వచ్చీ రావడంతోనే తనకు, తన అన్న వినోద్ కు టిక్కెట్టు సాధించుకున్నారు. అంతేకాకుండా, తన కొడుకు వంశీకి సైతం పెద్దపల్లి ఎంపీ టిక్కెట్టు సాధించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీలుగా తండ్రీకొడుకు గెలుపొందారు. ఇదంతా ఒక్కెత్తు కాగా, మరో బంపర్ ఆఫర్ కొట్టేశారు. కొద్ది రోజుల కిందట జరిగిన మంత్రి వర్గ విస్తరణలో మంత్రి కూడా అయ్యారు. అయితే, ఇన్ని రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఆశపెట్టుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావ్ అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తాను ఎన్నో ఏండ్లుగా పార్టీని పట్టుకుని ఉంటున్నానని, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సైతం ఆయన పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నానని, తనపై ఎన్నో కేసులు కూడా నమోదు అయినా, వాటన్నింటిని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేశానని ప్రేంసాగర్ రావ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ లో నిర్వహించిన భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను సైతం విజయవంతం చేయడంలో ప్రేమ్ సాగర్ రావ్ కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ అధిష్టానం ఏం ఆలోచించిదో ఏమో కానీ... ప్రేమ్ సాగర్ రావ్ ను కాదని వివేక్ కు మంత్రి పదవి కట్టబెట్టింది. దీంతో అటు ప్రేం సాగర్ రావ్, ఆయన అనుచరవర్గం ఇప్పుడు వివేక్ అంటే మండి పడుతున్నారు. తాము ఎన్నో ఏండ్లుగా కష్టపడి పార్టీని కాపాడుకుంటూ వస్తే కేసులకు భయపడకుండా, ఒత్తిళ్లకు తలొగ్గకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే.. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వివేక్ ను మంత్రి చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లో ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి మంత్రి పదవి గురించి నిలదీశారు. పార్టీ కోసం కష్టపడ్డది తామైతే ఫలితం దక్కింది మరొకరికి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు చీఫ్ విప్ పదవి ఇవ్వాలని అధిష్టానం భావించింది కానీ ఆ ఆఫర్ ను ప్రేమ్ సాగర్ రావ్ తిరస్కరించారు. తనకు మంత్రి పదవి తప్ప వేరే ఏం వద్దంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు. దీంతో తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆయనను కలిసి బుజ్జగించి.. మరో మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ తమ నేతకు అన్యాయం చేసిందని ఆగ్రహంతో ఉన్న ప్రేమ్ సాగర్ రావ్ అనుచరులు తమ నేతకు దక్కాల్సిన మంత్రి పదవి గద్దలా తన్నుకుపోయిన గడ్డం వివేక్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో తన కొడుకు వంశీకృష్ణను గెలిపిస్తే ప్రేంసాగర్ రావ్ మంత్రి పదవికి తాను అడ్డురానని చెప్పిన వివేక్.. తీరా మంత్రి కావడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రేంసాగర్ రావ్ ఆయన అనుచరవర్గం తమ నియోజకవర్గంలో అడ్డుపెట్టొద్దని ఏకంగా మంత్రి వివేక్ కే అల్టిమేటం జారీ చేశారు. ఒకవేళ మంత్రి మంచిర్యాల వస్తే గొడవలు తప్పవని, ఆయనను మంచిర్యాల అడుగుపెట్టనీయమని ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ సైతం నా నియోజకవర్గంలో నేనే రాజు.. నేనే మంత్రి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారికి న్యాయం చేసేలా తాను ముందుంటానన్నారు. దీంతో మంత్రి వివేక్ సైతం ఆయన నియోజకవర్గంలో ఎందుకైనా మంచిదని, ఆ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాలలో అడుగుపెట్టకుండా మంత్రి వివేక్ సైతం జాగ్రత్త పడుతున్నారు. మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు సైతం ఇందారం మీదుగా చెన్నూరు నుంచి అటు వైపుగా మందమర్రి వెళ్లిన మంత్రి మంచిర్యాలలో తన నివాసానికి వెళ్ళి హైదరాబాద్ కు వెళ్ళిపోయారు. ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరుల హెచ్చరికల వల్ల.. పార్టీ పెద్దలను సైతం నొప్పించడం ఇష్టంలేక మంత్రి వివేక్ వెంకటస్వామి మంచిర్యాల నియోజకవర్గానికి రావడం లేదు. తన నియోజకవర్గ అభివృద్ధి ఆగకుండా చూసుకుంటున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావ్, ఆయన అనుచరులు మంత్రిని మాత్రం నియోజకవర్గంలో అడుగుపెట్టనిచ్చేది లేదని భీష్మించుకున్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహా ముగ్గురు మంత్రులు జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించి.. మంచిర్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి సహా, ముగ్గురు మంత్రులు తన సొంత జిల్లాకు వచ్చినప్పటికీ ఈ కార్యక్రమానికి సైతం మంత్రి వివేక్ హాజరుకాలేదు.ఇదే సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అటూ మంచిర్యాల జిల్లాలో ఉప ముఖ్యమంత్రి సహా ముగ్గురు మంత్రుల పర్యటన ఉంటే వివేక్ వెంకటస్వామి మాత్రం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించడం అంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే మరో మంత్రి వర్గ విస్తరణలో ప్రేమ్ సాగర్ రావ్ కు అధిష్టానం అవకాశం కల్పిస్తుందా...? మరి రానున్న రోజుల్లో మంత్రిగా వివేక్ ఎప్పుడైనా మంచిర్యాల నియోజకవర్గంలో అడుగు పెడతారా.. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారా..? అంటే మరికొద్ది రోజులు వేచి చూడాలి. ఈ విషయం ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

-మొదటిపేజీ తరువాయి

నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## తెలంగాణకు కేంద్రం అన్యాయం చేయదు

-మొదటిపేజీ తరువాయి

బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మీరిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు షాక్

-మొదటిపేజీ తరువాయి

పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూ (%ఎజఖ%)లో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా ఈ రోజు బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

## స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి రాజాసింగ్

**అదిలాబాద్ :** బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. హిందుత్వ ఎజెండాతో ఆయన చేసే వ్యాఖ్యలు జాతీయ మీడియాలోనూ మారుమోగుతుంటాయి. ఇక అంతర్జాతీయ టెర్రరిస్టుల నుండి కూడా బెదిరింపులు వస్తున్నాయని రాజాసింగ్ పలుమార్లు చెప్పడం ఆయన ఇమేజ్‌కు నిదర్శనం. అలాంటి రాజాసింగ్ రాజకీయ భవిష్యత్తుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఇటీవలే రాజాసింగ్ పార్టీకి చేసిన రాజీనామాను ఆమోదించారు. ఈ క్రమంలో రాజాసింగ్ రాజకీయ అడుగులు ఎటువైపు అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నెలకొంది. అయితే రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే ఏదో పార్టీలో చేరకతప్పదు. రాజాసింగ్ గోషామహల్ నియోజకవర్గంలో పట్టున్న నేత. బీజేపీ నుంచి ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఇది పార్టీ గుర్తింపుతో కాకుండా, నియోజకవర్గంలో ఆయనకున్న సొంత బలంగానే చూడాలి. రాజాసింగ్ 2009లో టీడీపీ నుండి జీహెచ్‌ఎంసీలోని మంగళ్‌హాట్‌లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 వరకు అదే పదవిలో ఉన్నారు. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. ఇలా పార్టీ ఏది మారినా తన హిందుత్వ సిద్ధాంతాలను మాత్రం వదులుకోలేదు. ఇదే రాజాసింగ్ బలంగా చెప్పవచ్చు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో చేరేది లేదని ఇప్పటికే రాజాసింగ్ తేల్చి చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఇక బీజేపీలో ఉన్న అంతర్గత గొడవల కారణంగానే బయటకు వచ్చారు. ఇక మిగిలిన చిన్న పార్టీలు వామపక్షాలు, ఎం.ఐ.ఎంలు మాత్రమే. ఈ రెండు పార్టీలు తన హిందుత్వ సిద్ధాంతాలకు ప్రధాన శత్రువులు, కాబట్టి ఆ పార్టీలలో చేరే అవకాశమే లేదు. ఈ క్రమంలో రాజాసింగ్‌కు పార్టీల గుర్తింపు కాకుండా హిందుత్వవాదిగా మంచి గుర్తింపు ఉంది. తన సొంత బలంతో వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కూడా గెలిచే అవకాశాలు లేకపోలేదు. ఇది రాజాసింగ్‌కు ఉన్న మొదటి ఆప్షన్.ఏ పార్టీలో చేరకుండా సొంత పార్టీ పెట్టడం. అయితే ఇది చాలా కష్టమైన పని. ఒక రాజకీయ పార్టీని పెట్టి దాన్ని నడపడం అనేది చాలా కష్టమైన విషయం. పార్టీ పెట్టాలంటే బలమైన సిద్ధాంతం, రాజకీయ వ్యూహం, రాష్ట్ర రాజకీయాల్లో నాయకత్వ శూన్యత, భారీగా నిధులు సేకరించడం, పటిష్టమైన క్యాడర్‌ను తయారు చేసుకోవడం - ఇవి ప్రస్తుత రాజకీయాల్లో సాధ్యమైన పనులు కావు. హిందుత్వ ఎజెండాతో పార్టీ పెట్టాలనుకున్నా, రాష్ట్రంలో ఇప్పటికే బీజేపీ ఆ స్థానంలో ఉండనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో చిన్న పార్టీలు మనుగడ సాధించే పరిస్థితుల్లో లేవు. ఇది రెండో ఆప్షన్‌గా తీసుకోవాలనుకున్నా రాజాసింగ్ వంటి నేతకు చాలా కష్టమైన లక్ష్యంగా చెప్పుకోవచ్చు.బీజేపీలాగా హిందుత్వ సిద్ధాంతంతో నడుస్తున్న శివసేన వంటి జాతీయ పార్టీలో చేరడం మూడో ఆప్షన్. మహారాష్ట్ర పార్టీ అయినప్పటికీ హిందుత్వ వాదంతో ఉండి, బీజేపీకి దూరంగా ఉన్న పార్టీ కావడం వల్ల రాజాసింగ్ ఈ ఆప్షన్‌ను ఎంచుకునే అవకాశం లేకపోలేదు. తెలంగాణలో ఈ పార్టీ లేనప్పటికీ హిందుత్వ వాదంతో హైదరాబాద్ వంటి నగరంలో శివసేనను బలోపేతం చేసే అవకాశం లేకపోలేదు. మహారాష్ట్రలో కూడా ముంబైలోనే శివసేన పార్టీ బలంగా ఉన్న చరిత్ర ఉంది. ఆ తర్వాత క్రమక్రమంగా మహారాష్ట్ర అంతటా వ్యాపించి బలమైన పార్టీగా శివసేన రూపొందింది. ఈ పార్టీలో చేరడం ద్వారా రాజాసింగ్ తన హిందుత్వ భావజాలాన్ని దేశవ్యాప్తంగా వినిపించే అవకాశం లేకపోలేదు. రాజాసింగ్ వంటి నేతలు వస్తే శివసేన పార్టీ తెలంగాణ అధ్యక్షుడు అయ్యే అవకాశం లేకపోలేదు.అసంతృప్తితో రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేయడం, దాన్ని పార్టీ ఆమోదించడం చకాచకా జరిగిపోయాయి. అయితే గతంలోనూ రాజాసింగ్ పార్టీ లైన్ దాటి చేసిన పరుష వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ ఆయన్ను సస్పెండ్ చేసింది. గత శాసనసభ ఎన్నికల ముందే తిరిగి పార్టీలోకి తీసుకుని గోషామహల్ టికెట్‌ను బీజేపీ రాజాసింగ్‌కు ఇచ్చింది. ఆ ఎన్నికల్లో రాజాసింగ్ గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. తిరిగి ఇదే కథ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతం కావచ్చు. తిరిగి బీజేపీలోనే ఎన్నికల ముందు చేరి గోషామహల్ నుండి పోటీ చేసే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే గోషామహల్‌లో రాజాసింగ్‌ను మించి బలమైన అభ్యర్థి బీజేపీకి దొరికే అవకాశం లేదనే చెప్పాలి. రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదన్న రాజకీయ నానుడి రాజాసింగ్ విషయంలో జరిగవచ్చు.రాజాసింగ్‌కు ఉన్న ఈ నాలుగు ఆప్షన్లలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను బట్టి ఆయన గోషామహల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. తన సైద్ధాంతిక బలం, ఎమ్మెల్యేగా తనకున్న ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుని గోషామహల్‌లో బలమైన నేతగా ఉండటాన్నే రాజాసింగ్ తన ఆప్షన్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. లేదనుకుంటే సైద్ధాంతిక సామీప్యత ఉన్న శివసేన పార్టీలో చేరి గోషామహల్‌లో ఆ పార్టీ గుర్తు మీద పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. అంతేకాకుండా బీజేపీకి పోటీగా హిందుత్వ ఎజెండాను తీసుకెళ్లే శివసేనకు తెలంగాణలో రాజాసింగే నాయకత్వం వహించే అవకాశం ఉంటుంది. ఇక మిగిలిన రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ అమలు చేసే అవకాశాలు చాలా తక్కువ. పార్టీ పెట్టి నడిపించడం అంత తేలిక కాదు. అదే రీతిలో బీజేపీ నుండి విభేదించి మళ్లీ ఆ పార్టీలో చేరే అవకాశాలు తక్కువ. అయితే ఇంతకు ముందు చెప్పినట్లు రాజకీయాల్లో చివరి రెండు ఆప్షన్స్‌ను రాజాసింగ్ తీసుకోరని మాత్రం చెప్పలేం. కానీ ఆ అవకాశాలు ప్రస్తుత పరిస్థితిని బట్టి తక్కువనే చెప్పాలి.

## సంపాదకీయం

# కార్పొరేట్ల యుద్ధ లాభాలు

ఏడాదిన్నరకు పైగానే గాజాపై ఇజ్రాయిల్ విరుచుకుపడుతున్నది. ఇప్పటివరకు 85 వేల టన్నుల బాంబులతో ఆ ప్రాంతాన్ని శిథిలాల కుప్పగా మార్చింది. 18 నెలల కాలంలో గాజాపై ఇజ్రాయిల్ జారవిడిచిన బాంబులు హిరోషిమాపై వేసిన అణుబాంబు శక్తి కంటే ఆరు రెట్లు ఎక్కువ. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 56 వేల మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని గాజా హెల్త్ మినిస్ట్రీ ప్రకటించింది. లక్షలాది మందికి క్షతగాత్రులయ్యారు. గాజా జనాభాలో సగం మంది నిర్వాసితులయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో కూడా వెయ్యి మంది పాలస్తీనియన్లు మరణించారు. అక్రమ సెటిల్ మెంట్ కార్యకలాపాలు, హింస పెరిగాయి. ఈ చర్యలను ఇప్పటికే ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసీజే) ఆక్షేపించింది. దీన్ని జెనోసైడ్‌గా నిర్ధారించేందుకు అన్ని ఆధారాలున్నాయని చెప్పింది. అయితే ఈ మరణ మృదంగానికి, యుద్ధం దీర్ఘకాలం కొనసాగడానికి కారణాలను చెబుతూ 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' పేరిట యూఎన్ స్పెషల్ రిపోర్టర్ ఫ్రాన్సె స్కా అల్బనీస్ యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు నివేదిక సమర్పించింది. లాభాల కోసం కార్పొరేట్ కంపెనీలు చేసే దురాగతాలను మరోసారి ప్రపంచానికి తెలియజేసింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం వంటి ప్రసిద్ధ కంపెనీలు తమ ప్రయోజనాల కోసం గాజాలో జెనోసైడ్ కొనసాగేలా మద్దతుగా నిలుస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ సంస్థలు జెనోసైడ్, ఆక్యుపేషన్‌లో పాల్గొంటూ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. గాజా సంఘర్షణలో 48కి పైగా కార్పొరేట్ సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటున్నట్లు 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' నివేదిక తెలిపింది. ఇందులో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం, పాలంటిర్ టెక్నాలజీస్, లాక్‌హీడ్ మార్టిన్, ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇండిస్ట్రీస్ వంటి సంస్థలు ఉండడం గమనార్హం. ఈ నివేదిక ప్రకారం 2023 నుంచి టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్‌చేంజ్ 213 శాతం పెరిగి, 225.7 బిలియన్ డాలర్ల మార్కెట్ లాభాలను సాధించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐకు డిమాండ్ పెరగడంతో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు లాభాలు పొందుతున్నాయి. 2023 నుండి ఇజ్రాయిల్ సైనిక వ్యయం 65శాతం పెరిగి 46.5 బిలియన్ డాలర్లకు చేరడంతో ఆయుధ సంస్థలు సైతం లాభాల్లో నడుస్తున్నాయి. ఇజ్రాయిల్ సైన్యం గాజాలో నిఘా, టార్గెటింగ్ కోసం మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవలను వినియోగిస్తున్నది. 2023 అక్టోబర్ నుండి 2024 మార్చి వరకు, అజూర్ ఏఐ సేవల వినియోగం 64 రెట్లు, స్టోరేజ్ సేవలు 60 శాతం పెరిగినట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తున్నది. దీంతో 2025 మొదటి త్రైమాసికంలో మైక్రోసాఫ్ట్ 70 బిలియన్ డాలర్ల ఆదాయంతో 18 శాతం లాభాల పెరుగుదలను నమోదు చేసిందని ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదిక పేర్కొంది. ఇజ్రాయిల్ ప్రభుత్వానికి క్లౌడ్ సేవలు అందిస్తున్న గూగుల్ క్లౌడ్ 2024 చివరి త్రైమాసికంలో 12 బిలియన్ డాలర్ల ఆదాయంతో 30 శాతం పెరుగుదలను, అమెజాన్ వెబ్ సర్వీసెస్ 28 బిలియన్ డాలర్ల ఆదాయంతో 19 శాతం పెరుగుదలను సాధించాయని నివేదికలో పొందుపరిచింది. పాలంటీర్ టెక్నాలజీస్, ఐబీఎం వంటి కంపెనీలు సైతం వివిధ సేవలు అందిస్తూ లాభాలను ఆర్జిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండిస్ట్రీస్ యుద్ధం కోసం ఇజ్రాయిల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేస్తూ గణనీయమైన లాభాలు ఆర్జిస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎల్బిట్ సిస్టమ్స్ లాభాలు 18.7 శాతం పెరిగాయి. ఎఫ్-35 ఫైటర్ జెట్లను సరఫరా చేసే లాక్‌హీడ్ మార్టిన్ సైతం లాభాల్లో ఉన్నది. గాజా, వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్ ఇళ్లు, మసీదులు, ఇతర మౌలిక సదుపాయాలను కూల్చి వేయడానికి క్యాటర్ పిల్లర్, వోల్వో వంటి కంపెనీలు భారీ యంత్రాలను సరఫరా చేస్తున్నాయి. బ్లాక్‌రాక్, వాన్‌గార్డ్ వంటి సంస్థలు.. మైక్రోసాఫ్ట్, అమెజాన్, పాలంటిర్, లాక్‌హీడ్ మార్టిన్‌లలో పెట్టుబడులు పెడుతూ ఈ విధ్వంసంలో పరోక్షంగా పాల్గొంటు న్నాయి. ఈ నివేదికను ఇజ్రాయిల్, అమెరికా తిరస్కరించాయి. ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ను తొలగిం చాలని యూఎస్ సెక్రెటరీ జనరల్‌ను కోరాయి. అయితే ఇజ్రాయిల్‌తో వ్యాపార సంబంధాలను నిలిపి వేయాలని కార్పొరేట్ కంపెనీలకు ఫ్రాన్సెస్కా అల్బనీస్ సూచించారు. బీడీఎస్ (బైకాట్, డివెస్ట్ మెంట్, శాంక్షన్స్) ద్వారా ఒత్తిడి తెచ్చేందుకు ఆయా కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తులను బహిష్కరిం చాలని ఆమె పిలుపునిచ్చారు.

# పాముకాటు పట్ల అవగాహన అవసరం

పాములు క్రెటేషియస్ కాలం అనగా 150 మిలియన్ సంవత్సరాల పూర్వం బల్లుల నుండి పరిణామం చెందినట్లు భావిస్తారు. సర్పాలకు సంబంధించిన విజ్ఞానాన్ని 'సర్పెంటాలజీ' లేదా 'ఒఫియాలజీ' అంటారు. ప్రతి సంవత్సరం జూలై 16న ప్రపంచ పాముల దినోత్సవం జరుపుకుంటారు. భారత దేశంలో, హిందువులు పాముల్ని నాగ దేవతలుగా పుజిస్తారు. పాములు లేదా సర్పాలు పొడవుగా, పొలుసులు కలిగి, కాళు లేని, భూచరాలైన సరీసృపాలు. ఇంతవరకు పాములలో 2,900 జాతులను గుర్తించారు. ఇవి అంటార్కిటికాలో మినహా ప్రపంచ మంతటా విస్తరించి ఉన్నాయి. ఇందులో చాలా వరకు విషపూరితం కావు. మొత్తం ఇరవై కుటుంబాలలో మూడింటికి చెందినవి మాత్రమే హానికరమైనవి. పాములకు చెవులు ఉండవు. భారతదేశంలో అనేక రకాల పాములు ఉన్నా వాటిలో విషపూరిత మయినవి కొన్ని మాత్రమే. ముఖ్యంగా నాగుపాము, రక్త పింజరి, కట్లపాము, రాచనాగులలో విషం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 'ప్రతి సంవత్సరం 50 లక్షల మంది పాము కాటుకు గురవుతున్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పాటుకాటుకు గురవుతున్నారు. 50వేల మంది మనుషులు పాము కాటు మూలంగా చనిపోతున్నారని అంచనా. ప్రపంచంలో ఒక్క ఐర్లాండ్ దేశంలో మాత్రమే పాములు లేవు. మిగిలిన అన్ని ప్రాంతాల్లో 3 వేల జాతుల పాములున్నాయి. మన దేశంలో ఉన్న 250 జాతులలో 52 విష సర్పాలు. అమెరికా, ఆస్టేలియా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో పాము కాటు మరణాలు పదుల సంఖ్యల్లో ఉంటున్నాయి. అతి పొడవైన పాము...అనకొండ, దక్షిణ అమెరికాలోని అనకొండ పొడవు రమారమి 5.5 మీటర్లు. (18 అడుగులు). అతి చిన్న పాము త్రెడ్ పాము...పొడవు 11 సె.మీ. (4.4 అంగుళాలు). వెస్ట్ ఇండీస్ లో కనబడుతుంది. అతి పొడుగాటి కోరలు గల పాము గబూన్ వైపర్... వీటి కోరలు 5 సె.మీ. (2 అంగుళాలు) కంటే ఎక్కువ. అత్యధిక వేగంతో ప్రాకే పాము... ఇది గంటకు 19 కి.మీ. (12 మైళ్ళు) వేగంతో ప్రయాణిస్తుంది. పాములు పూర్తిగా మాంసాహారులు. ఈ పరభక్షకాలు ఎక్కువగా బల్లులు, చిన్న పాములు, జంతువులు, పక్షులు, గుడ్లు, చేపలు, కీటకాలు భుజిస్తాయి. కొన్ని దేశాలలో పాముల్ని ఆహారంగా తింటారు. పాము కాటు వేయటం ద్వారా తన కోరలతో ఏర్పరచిన గాయాన్ని పాముకాటు అంటారు. పాముకాటు విషపూరిత మైనది. అయితే పాము జాతుల యొక్క అధిక భాగం విషపూరితం కానివి ఉన్నాయి. సాధారణంగా ఇవి విషంతో కంటే అదుముట ద్వారా వేటాడిన ఆహారాన్ని చంపుతాయి, విష పూరిత పాములు అంటార్కిటికా మినహా ప్రతి ఖండంలోను కనబడతాయి. పాములు తరచుగా వేట పద్ధతిగా వాటి ఆహారాన్ని కరుస్తాయి, కానీ ఇతర ప్రాణుల నుంచి రక్షించుకునేందుకు తమను వేటాడే వాటిని కూడా కరుస్తాయి. అన్ని పాముకాట్ల యొక్క అత్యంత సాధారణ లక్షణాలు అధిక భయం, కలవరం, మానసిక అస్థిరత్వం, ఈ లక్షణాలు వికారం, వాంతులు, అతిసారం, తల తిరుగుట, మూర్ఛ, గుండె వేగంగా కొట్టుకోవడం, చల్లని,




తడి గల చర్మం వంటి వాటికి కారణం కావచ్చు. పాము కాటుకు గురైన రోగికి ముందు ధైర్యం చెప్పాలి. విషసర్పం కాటుకు గురైనప్పుడు నోటివెంట నురుగు, చూపు రెండు దృశ్యాలు కనిపించడం, తలనొప్పి, తల తిరుగుడు వం టి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ప్రి పెరాల్టిక్, పెరాల్టిక్ లక్షణాలుగా విభజిస్తారు. ఈ లక్షణాలు కనిపిస్తే రోగికి యాంటీ వెనమ్ డోసు ఇవ్వాలి. చాలా ప్రాంతాల్లో పాము కాటు విషానికి సరైన విరుగుడు చికిత్స అందుబాటులో లేకే బాధితులు పెరుగుతున్నారు. వ్యక్తిని ప్రశాంతంగా ఉంచాలి. తీవ్రమైన ఒత్తిడి చర్యల వలన రక్త ప్రవాహం పెరుగుతుంది, వ్యక్తి దెబ్బతినే ప్రమాదం ఉంది. గాయపడిన వ్యక్తి భయాందోళనలకు, కలవర పాటుకు గురి కాకుండా సానుకూలంగా ధైర్యం చెప్పాలి. రవాణా ఏర్పాట్ల కోసం, సమీపం లోని ఆసుపత్రి అత్యవసర గది కోసం "కాల్ ఫర్ హెల్ప్"కు ఫోన్ చేయాలి. సాధారణంగా అన్ని ప్రాంతాల ఆసుపత్రులలో తరచుగా పాము విషానికి విరుగుడు మందు ఉంటుంది. గుండె, శరీరం యొక్క ఇతర అవయవాలకు పాముకాటుకు గురైన అంగం నుండి రక్త సరఫరాను తగ్గించేందుకు పాముకాటుకు గురైన అవయవము గుండె స్థాయికి క్రింద ప్రయోజనాత్మక స్థానంలో ఉంచేందుకు కచ్చితంగా ప్రయత్నించాలి. అమెరికన్ మెడికల్ అసోసియేషన్, అమెరికన్ రెడ్ క్రాస్ సహా అనేక సంస్థలు పాముకాటును సబ్బు, నీటితో శుభ్రం చేయ వచ్చునని సిఫార్సు చేశాయి. పాముకాటుకు గురైన వ్యక్తికి తినేందుకు లేదా తాగేందుకు ఏమీ ఇవ్వకూడదు. ముఖ్యంగా వినిమయ మద్యం ముఖ్యమైనది. ఇది ఉద్రేకాన్ని పెంచి విషాన్ని రక్తనాళాలలో వేగంగా కలిసేలా చేస్తుంది. ప్రత్యేకంగా వైద్యుని ఆధ్వర్యంలో మినహా ఉత్ప్రేరకాలు లేదా నొప్పి మందులు ఇవ్వకూడదు. కాటుకు గురైన అవయవమును బిగుతుగా చేసి వాపుకు గురి చేయగల వస్తువులను లేదా దుస్తులను తొలగించాలి (వలయాలు, కంకణాలు, గడియారాలు, పాదరక్షలు, మొదలైనవి). సాధ్యమైనంత వరకు వ్యక్తిని మాట్లాడకుండా నిశ్శబ్దంగా ప్రశాంతంగా ఉంచండి. కరచిన చోట కోయ కూడదు. పాము కరచిన చోట ఉన్న గాయంపై ఒక సిరంజిని ఉంచి వాక్యూం పద్ధతి ద్వారా ఆ గాయం నుంచి రక్తాన్ని పీల్చేలా చేసి విషాన్ని తొలగించు కోవాలి.. పాము కరచిన వెంటనే సిరంజి ద్వారా విషాన్ని తొలగించి నట్లయితే గండం గట్టేక్కినట్లే.

# మధుర గాత్రానికి ప్రతిరూపం

తెలుగు సినీ సంగీతానికి ఒక నిత్యపుష్పంగా వికసించిన గాయకుడు విస్తంరాజు రామకృష్ణ దాసు, తెలుగు ప్రేక్షకులకు "వి. రామకృష్ణ"గా సుపరిచితుడు. మధురమైన స్వరానికి, సున్నితమైన భావాలకు నూరిత గాత్రానికి ఆయన మారు పేరయ్యారు. మూడు దశాబ్దాలకు పైగా శ్రోతలను తీయటి పాటలతో అలరించి, వేలాది గాన మణులను తెలుగు సంగీత ఖజానాకు అందించారు. ఆయన గాత్రం చల్లని వానలో తడిచిన తొలి చినుకుల లా ఉండేది. ప్రతి పాటా ఓ ఆత్మీయ అనుభూతి, ఒక స్వర యాత్ర. 1947 ఆగస్టు 20న విజయ నగరం జిల్లాలో జన్మించిన రామకృష్ణ చిన్నతనం నుంచే సంగీతంపై అపారమైన మక్కువను పెంచుకున్నారు. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకొని, ఆ శిక్షణను అనుభూతిగా మార్చిన అరుదైన గాయకుల్లో ఆయన ఒకరు. సంగీతాన్ని ఆత్మగా భావించిన ఆయన, కేవలం కళా ప్రదర్శనకే కాకుండా, భావ ప్రకటనకు సాధనంగా గానం చేశారు. 1960ల చివరలో సినీ రంగ ప్రవేశం చేసి, తక్కువ కాలంలోనే తన మృదువైన గాత్రంతో సంగీత దర్శకుల మన్ననలు పొందారు. కె.వి.మహదేవన్, రాజన్ నాగేంద్ర, చక్రవర్తి, కోటి వంటి దిగ్గజాలచే అవకాశం పొందిన రామకృష్ణ, అనేక హిట్ చిత్రాల్లో పాడి తెలుగు పాటల పటాన్ని ఆహ్లాదభరితంగా మలచారు. రామకృష్ణ గానం సౌందర్యాన్ని మాత్రమే కాదు, సాహిత్యపు సారాన్ని కూడా ప్రతిబింబించేది. ఆయన పాడిన "చూపులేచి చినుకై తగిలే వేళ" అనే పాటలో ప్రేమలోని సంశయాలను, అమాయకపు ఆకర్షణను ఎంతో మృదువుగా మలిచారు. "ఓ ఊర్వశి కావ్యమూర్తి" అనే పాటలో శృంగార రసానికి కవిత్వపు వర్ణనను గాత్రంలో ప్రతి బింబిస్తూ, శ్రోతలను మైమర పించారు. "కలలే పలుకుతుంటే" అనే పాటలో కలలలోనూ ఊహలలోనూ మాట్లాడే అనురాగాన్ని ఆయన గొంతు స్పష్టంగా పలికించింది. "ఈ కాలమే ఈ పాత నవల" పాటలో కాలప్రవాహాన్ని, భావ వికాసాన్ని, జీవిత పరిమళాన్ని గానరూపంలో ఆవిష్కరించారు. "నిన్ను చూసాక నాకేమైనా అయ్యింది" అనే పాటలో ప్రేమ అనేది ఎప్పుడూ ఊహలకే పరిమితమవుతుందో అనే మనోభావాన్ని, ఎంతో అంతర్ముఖతతో వెలికితీశారు. ఆయన ఆలపించిన పాటల్లో భావం, భాష, బంధం అన్నీ సమపాళ్లలో మిళితమై ఉండేవి. ఘంటసాల ప్రభావం ఉన్నా, ఆ ప్రభావాన్ని అధిగమించి, తనదైన గానశైలితో రామకృష్ణ వినూత్న ప్రతిభను చూపించారు. ఆయన గొంతులో ఉన్న మృదుత్వం, మధ్య శ్రుతిలోని మెలకువ, తక్కువ గమకాలతో ఎక్కువ భావాన్ని పలికించే శక్తి ఆయన గానానికి ప్రత్యేకతను కలిగించింది. "చిత్రమైన భావాలు" వంటి తక్కువగా ప్రసిద్ధి చెందిన పాటలు కూడా ఆయన గాత్రంలోని లోతును, తేజస్సును వెల్లడించాయి. భక్తి గీతాలలోనూ ఆయనకున్న పట్టు అసాధారణం. "హర హర శంకర", "శివ శివ శివ భోజనానంద" వంటి గీతాలు ఆధ్యాత్మికతను శ్రోత గుండెల్లో నాటే స్వరంగా మారాయి. రామకృష్ణ గాత్రంలో భక్తిరసం ఓ వేదగానంలా ప్రతిధ్వనించింది. గంభీరత, శాంతి, నిబద్ధతతో కూడిన స్వరం ఆలయ గర్భగుడిలో వినిపించే శాంతస్వరంలా ఉండేది. తాతామనవడు, భక్తతుకారాం, శారద, కృష్ణవేణి, అల్లూరి సీతారామరాజు, ముత్యాల ముగ్గు, అందాల రాముడు, భక్త కన్నప్ప, దాన వీర శూర కర్ణ, మహాకవి క్షేత్రయ్య, అమర దీపం, శ్రీమద్ విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర, శ్రీషిర్డీ సాయిబాబా మహత్యం, బలిపీఠం, గుణవంతుడు, కరుణా మయుడు లాంటి చిత్రాల్లో ఆయన పాడిన పాటలు నిత్య జ్ఞాపకాలే. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, కృష్ణ, మురళీమోహన్ లాంటి అగ్రతారల చిత్రాల్లో ఆయన గొంతు తమ పాత్రలకు జీవం పోసింది. ముఖ్యంగా శోభన్ బాబు పాత్రల పట్ల ఆయన గానం ఎంతో అనురాగాన్ని కలిగించేది. ఆ పాత్రల్లోని భావోద్వేగాలను ఆయన స్వరం ఆకర్షణీయంగా వెలికితీసింది. "దేవుడే ఇచ్చాడు వీధి", "ఎంతటి రసికుడివో", "వసంత సమీర" వంటి పాటలు ఆ పాత్రల ఆత్మను మనకు వినిపించినట్లు అనిపిస్తాయి. అతని పాటలు మాత్రమే కాదు, జీవిత ప్రవర్తన కూడా గంభీరంగా ఉండేది. మితభాషి, వినయ వంతుడు అయిన రామకృష్ణ తన గాన సాధనను విలాసంగా కాక, భక్తిగా కొనసాగించారు. అనేక పురస్కారాలు, సన్మానాలు అందుకున్నా, ఎప్పటికీ వినమ్రంగా ఉండటం ఆయన వ్యక్తిత్వ విశేషం. 2015 జూలై 16న అనారోగ్యంతో ఈ గాన మధుర స్వరం మూగబోయింది. కానీ ఆయన ఆలపించిన పాటలు తెలుగు సంగీత చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయాయి. గళపరంగా ఆయన మన మధ్య లేకపోయినా, గాత్రంగా మాత్రం ప్రతీ మనసులో ఒక తీయని ఆలాపనగా వినిపిస్తూనే ఉంటారు. వి. రామకృష్ణ ఒక గాయకుడు మాత్రమే కాదు %-% ఒక స్వరం. ఆ స్వరం మౌనంగా పలికిన భావాలకు శబ్దం ఇచ్చింది. ఆ గాత్రం తీయని అనుభూతికి రూపం ఇచ్చింది. తెలుగు గాన పరంపరలో ఆయన స్థానం శాశ్వతం. ఆయన పాటలు పల్లకిలో కూర్చుని, భావాల పయనంలో తీసుకెళ్లే లాంటి ప్రయాణం. ఆయన్ని మరచి పోవడం సాధ్యం కాదు %-% ఎందుకంటే ఆయన గానం మనల్ని తడిపించిన వర్షం, మన హృదయాన్ని తాకిన తంతి.

## చర్మరోగ నివారిణి 'నఖ రంజని'

గోళ్ళకు రంగును కలిగించే గోరింటాకు "నఖరంజని" అని పేరు. ఆషాడంలో గోరింటాకు పెట్టుకునే ఆచారం అనాదిగా ప్రబలంగా ఉంది. ఆయుర్వేద శాస్త్ర ప్రకారం గోరింట మంచి మూలిక. దాని ఆకులే కాదు... పూవులు, వేళ్ళు, బెరడు, విత్తనాలు, గింజలు, ఓషధ గుణాలు కలిగి ఉంటాయి. హన్నొటాన్నిక్ ఆసిడ్తో కూడి ఒకరకమైన చిరువిషం ఉంటుంది. గింజలో చమురుంటుంది. పూలతో అత్తరు, వాసన నూనె తయారు చేస్తారు. ఆకు నూరి ముద్దలో నిమ్మరసం కలిపి అరికాళ్ళకు పెట్టుకుంటే అరికాళ్ళ మంటలు, నొప్పులు తగ్గుతాయి. నూరిన ముద్దతో తెల్ల గుగ్గిలము కలిపి నుదిటికి పట్టిస్తే తలనొప్పి తగ్గగలదు. ఈ మందును మశూచి బాధితుల పాదాలకు పట్టిస్తే, రోగుల కళ్ళలో అమ్మవారు పోయే దని చెపుతారు. ముద్దతో కీళ్ళనొప్పులు మటుమాయం అవుతాయి. ఆకుల నుండి తయారు చేసిన మలామా గాయాలను, కురుపులను మాన్పుతుంది. బెణుకులు, వాపులు, కషాయంతో కాపడం వల్ల తగ్గు తాయి. దీనిని పుక్కిట పెడితే నోటిలో పుండ్లు తగ్గుతాయి. గోరింట పువ్వులతో. నింపిన గుడ్డ సంచిని తలగడగా పెట్టుకుంటే మంచి నిద్ర కలిగిస్తుంది. గోరింటాకు ముద్దను గోళ్ళకు పెట్టుకోవడం వలన చక్కని రంగు కలిగిం చడమే కాక, వ్యాధుల బారి నుండి కాపాడుతుంది. గోరింటకు శరీరం లోని వేడిని తగ్గించే శక్తి ఉంది. గోరింట పొడిని మందుగా తీసుకోవడం, గోరింటతో కాచిన నూనెను వాడడం చిట్కా వైద్యంలో ఉన్నదే. కేవలం ఆషాఢం లోనే కాదు. శుభకార్యాల సందర్భాలలోనూ గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు సూచిస్తారు. గోరింటాకు ధారణ తెలుగు పడుచులలో విధివిధాయక కృత్యమైన్నది. అరికాళ్ళలో నూరిన ముద్ద చుక్క పెట్టుకుని, అది బాగా పట్టినట్లయితే అయిదవతన వృద్ధియని, బాగా పండితే భర్త ప్రేమ అధికమవుతుందని విశ్వాసం. ఆషాఢంలో మెట్టింటి నుండి పుట్టింటికి చేరుకునే కొత్త పెళ్ళి కూతుళ్ళు, పుట్టింట ఉన్న మనసు మెట్టినింటి ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ, గోరింటాకు పెట్టుకోవడం అనాదిగా ఆచరణలో ఉంది. జ్యేష్ఠ మాసంలో మొదలైన వర్షాలు ఆషాఢం వరకు ఊపందుకుంటాయి. అలా ఆడపడుచులు ఎక్కువగా వర్షాలలో తడవడం కద్దు. ఇక పొలం పనులు చేసుకునే వారు నిత్యం కాళ్ళు, చేతులు తడపకుండా ఉండలేరు. అలా చర్మ వ్యాధులు రావడం, గోళ్ళు దెబ్బ తినడం సహజం. అందుకే ఈ ఉపద్రవ నివారణకు గోరింటాకు కన్నెల నుండి వృద్ధుల వరకు ధారణ నిత్యకృత్యంగా మారింది. గోరింట ఆకును కాచు, చింత పండు, నిమ్మరసంతో మెత్తగా నూరి, మగపి ల్లలు, ఆడపిల్లలు, స్త్రీలు చేతి వేళ్ళకు, పారా ణిగా పాదాలకు పెట్టు కుంటారు. తద్వారా చర్మం, గోళ్ళు చిక్కని ఎర్రని రంగుతో శోభాయమానం అవుతాయి. కృత్రిమమైన రసాయనిక పదార్థాలతో తయారైన గోళ్ళరంగు కంటె గోరింటతో చేసుకున్న ముద్దతో పాత పద్ధతిని విడనాడకుండా ఉండాల్సిన అవస రాన్ని ప్రస్తుత తరుణంలో గుర్తెరగాలి. ఆషా ఢంలో గోరింటాకు పెట్టుకొమ్మన్నారని, ఎక్కడ పడితే అక్కడ దొరికే కోన్లమీద ఆధార పడడం మంచిది కాదు. అది శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపురంగు ఏర్పడుతుంది.

# టీసీఏకు అధికారాలు ఇవ్వండి





**బెల్లంపల్లి,జూలై 15 (సూర్యరేఖ)** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పూర్తిగా అవినీతిలో కూరుక పోయినందువల్ల తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు అధికార పగ్గాలను అప్పగించాలని మంచిర్యాల జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇన్చార్జి పైడిమల్ల నర్సింగ్ కోరారు. మంగళవారం ఆయన బెల్లంపల్లిలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రూ.170 కోట్ల అవినీతికి పాల్పడినందువల్ల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిజాయితీ బయటపడిందని ఆయన విమర్శించారు. బీసీసీఐ ప్రతి ఏడాది రూ.100 కోట్ల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు అందజేస్తుందని అయితే ఈ నిధులను తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా ఖర్చు చేయలేదని,ఒకవేళ ఖర్చు చేస్తే ఏ జిల్లాలో టర్ఫ్ పిచ్ లను ఏర్పాటు చేశారు ఎక్కడ మ్యాట్లు,నెట్లు ఏర్పాటు చేశారు ఎంతమంది క్రీడాకారులకు శిక్షణ కార్యక్రమాలు ఇప్పించి వారిని పైకి తీసుకువచ్చారు. హెచ్. సి.ఏ మారుమూల ప్రాంతాల క్రీడాకారులను అసలు పట్టించుకోలేదని నిధులను వారే అవినీతికి పాల్పడి దుర్వినియోగం చేశారని పైడిమల్ల నర్సింగ్ విమర్శించారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు అధికారం అప్పజెప్పితే తాము క్రీడాకారుల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసి వారిని అభివృద్ధిలోకి తీసుకు వస్తామని జిల్లాలలో క్రీడా అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. అందువల్ల ఇప్పటికైనా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు అధికార పగ్గాలను అప్పజెప్పాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా టి.సి.ఏ.కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు,కోచ్ లు జాడి శేఖర్,గౌతమ్ పాల్గొన్నారు.

## శ్రీమైసమ్మ తల్లి దేవస్థానం మూడో వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు





**ఉప్పల్,జూలై 15 (సూర్యరేఖ)** సాయి కృష్ణనగర్ లో నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లి దేవ స్థానం మూడవ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన హెూమం పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంత పూర్ 9వ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు కార్పొరేటర్లు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్వే సత్తయ్య యాదవ్ పడిగం నాగేష్,జక్క పర్వతాలు దేవస్థానం అధ్యక్షులు ఎం. బాలయ్య,జనరల్ సెక్రటరీ ఎస్. ప్రభులింగం, కోశాధికారి ఆర్.రమేష్ కమిటీ మెంబర్స్ శ్రీకాంత్,కె. శ్రీనివాస్ ఎన్.రాములు కె.సత్తయ్య ఆంజనేయులు ఎస్.లింగం ఏ.రాజు విటల్ మారుతి,నరసింహ మురళి,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న సామూహిక బోనాలు





అమ్మవారి ఘటం ఊరేగుతూ

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 15(సూర్యరేఖ)** సబ్జీమండి శ్రీనల్లపోచమ్మ,మహాంకాళి దేవాలయం 103 వార్షిక బోనాల మహెూత్సవం పురస్కరించుకుని నిర్వహించిన విలేఖరుల సమావేశంలో బోనాల కార్యక్రమాల కరదీపిక ఆవిష్కరణ మంగళవారం ఆలయకమిటీ అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల కార్యక్రమాలు వివరిస్తూ..15 నుండి 19వరకు వివిధ భస్తీలలో ఊరేగే అమ్మవారి ఘటం భక్తుల పూజలందుకుంటుందన్నారు. శనివారం 19న సాయంత్రం విద్యుత్ ద్వీపాల అలంకణలతో అమ్మవారి తోట్టెల కసరట్టా నుండి భక్తుల సందడితో శోభాయమానంగా బయలెల్లి రాత్రి 9 గం.లకు చేరుకుంటుందని,అనంతరం జానపద కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయకమిటీ అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ తెలిపారు. 20న మహాంకాళీ మందిరం నుండి అమ్మవారు కొలువైన తోట్టెలతో భక్తులు సామూహిక బోనాలతో ఊరేగుతూ నట్రాజ్ నగర్ లో ఉన్న నల్ల పోచమ్మ మందిరాని చేరునని,అనంతరం సాస్కృతి జానపద కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సంఘం ప్రధాన కార్యదర్శి ఆనందేసి వేణుబాబు,ఉపాధ్యక్షులు నాసా నర్సింగ్ రావు,జి.కేశవులు,కట్ట అంజయ్య విజయ్ ఆనంద్,రాజ్ కుమార్,మహంకాళి నల్ల



పోచమ్మదేవి కమిటి ప్ర.కార్యదర్శి కట్ట శ్రీనివాస్, గోపాల్ సలహాదారులు శివ రత్నం,నిరంజన్ బాబు మహేందర్ గిరి సాయి బిక్షపతి,అరుణ్ కుమార్ జితేందర్,రమేష్ బాబు శివశక్తి మున్నా, తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి 6వ పూజ హుండి ఆదాయం రూ.3,70,152



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై15 (సూర్యరేఖ)** గోల్కొండ కోటలో వెలసిన మహిమాన్వత జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లికి 6వ పూజ వరకు భక్తలు సమర్పించిన కానుకలు దేవాదాయశాఖ ఈ.ఓ సి.వసంత, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు పాలకమండలి సమక్షములో మంగళవారం హుండీని లెక్కించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు మాట్లాడుతూ...భక్తులు సమర్పించిన అమ్మవారి హుండీ లెక్కించగా వచ్చిన ఆదాయం 3లక్షల 70 వేల152 రూపాయలు వచ్చినట్టుగా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తి పనివారల సంఘం అద్యక్షులు శివశంకర్ ఉత్సవ కమిటీ పాలక వర్గ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్,సంతోష్ గౌడ్,ప్రదీప్ కుమార్,సింగ్ జోగి యాదగిరి డి.అనిత,భక్తులు,సేవాదార్లు,తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతీ సాంప్రదాయలతో బోనాలేత్తిన ఇంద్రాణి మహా విద్యాలయ ఉన్నత పాఠశాల విద్యార్థినులు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 15 (సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని ఇంద్రాణి మహా విద్యాలయ ఉన్నత పాఠశాల హేచ్.డి.యం ఇంద్రాణి అశోక్ కుమార్,కరస్పాండెంట్ ఎం.మితిలేష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ దివ్యజ్యోతిల పర్యవేక్షణలో ఆషాడమాసం పురష్కరించుకుని బోనాలను సాంప్రదాయ వేశధారణలో విద్యార్థినులు బోనాలు నెత్తిన ఎత్తుకుని డప్పువాయిద్యాలతో,శివసత్తుల విన్యాసాలు,పోతురాజుల వేశధారణల ఆటపాటలతో సంజయ్ నగర్ లోని నల్లపోచమ్మ,తుల్జాభవాణి ఆలయంలో కోలువైన అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో బోనాల సమర్పించారు. ఈ సందర్బంగా కరస్పాండెంట్ ఎం.మితిలేష్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థి దశనుండి దేశ సంస్కృతీ సాంప్రదాయలల్లో అవగాహన పెంచడం అవసరం మని,విద్యార్థులకు అవి వారి జీవితకాలం చిరు జ్ఞాపకాలుగా ఉండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జీ ఆర్చన,ఉపాధ్యాయిని,ఉపాద్యాయులుప్రియాన్ష,వీరేందర్,నర్సిహ్మా,శిరీష,రాధిక,అనసూయ, ప్రియ,రేష్మా,గీతిక,మ హేశ్వరి,మీనాక్ష,అశ్విని, హేమలత స్వర్ణలత,తదితర పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## బోనాల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి...

జీవన్ సింగ్



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై15 (సూర్యరేఖ)**గోల్కొండ కోటలో వెలసిన మహిమాన్వత జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి బోనాల పేరు చెప్పుకుని అక్రమ వసూళ్లకు గోల్కొండ జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మతల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు బృందం పాల్పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారి నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ... గోల్కొండ జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ స్థానికులను నియమించాలి,కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనను తుంగలో తొక్కి పక్క రాష్ట్రానికి చెందిన వ్యక్తిని నియమించడం మొదటి తప్పు,కాగా లంగర్ హౌస్ ప్రాంతంలో స్థానిక వ్యాపారులు దుకాణాల సముదాయాలైన వారి వద్ద బోనాల పేరుతో బలవంతపు చెందాల వసూళ్లకు చంటిబాబు బృందం పాల్పడుతున్నారని వారిపై చెర్యలు తీసుకోవాలని జీవన్ సింగ్ డిమాండ్ చేశారు. బోనాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని,గత ప్రభుత్వం ఆలయలను పర్యవేక్షించి వాటి బోనాల ఉత్సవాల నిమిత్తం నిధులను మంజూరు చేసేదాని,ఆ పరంపర కొనసాగుతూ వస్తుందన్నారు. అయినా ఆలయాల బోనాల పేరున బలవన్తపు వసూళ్లు నేరమని అన్నారు. లంగర్ హౌస్ ప్రాంతంలోని బుజిలి మహంకాళి ఆలయ చైర్మన్ గడ్డి చెంద్రశేకేర్ తో పటు పలువురు లిఖిత పూర్వకంగా పిర్యాదులు చేసారని వారన్నారు. అక్రమ వసూళ్లకు పలాడుతున్నవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జీవన్ సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మల్లాపూర్ లో ఈ నెల19వ తేదీన బీఆర్ఎస్వీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు





**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

**ఉప్పల్,జూలై15 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను బీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి కేటీఆర్ హరీష్ రావు, లు తెలియజేయనున్నారు. ఈ నెల19వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లోని వివిఎన్ఆర్ గార్డెన్ లో ఫంక్షన్ హాల్లో కేటీఆర్, హరీష్ రావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం జరగనుంది. మంగళవారం ఏర్పాట్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రాకేష్ ,వి ఆర్ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లకు సూచనలు ఇచ్చారు.

# యువ నాయకుని దారుణ హత్య





**ఘటన స్థలంలో బుల్లెట్లు లభ్యం..**
**కుడి జబ్బ నుండి దూసుకెళ్లిన బుల్లెట్లు..**
**కుడి జబ్బభాగంలో బుల్లెట్ ను గుర్తించిన వైద్యులు..**
**అనిల్ మృతిపై పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు..**

**కొల్చారం,జులై15(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని పైతర గ్రామానికి చెందిన మరెల్లి అనిల్(28) కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడిగా పనిచేస్తున్నాడు.సోమవారం మండల పార్టీ అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం గాంధీభవనుకు కొల్చారం మండలంలోని నాయకులను రమ్మని తెలిపినందున కొల్చారం మండలంలోని పలువురు నాయకులు గాంధీభవన్ కు వెళ్ళినారు.తిరుగు ప్రయాణంలో కొల్చారం మండలానికి చెందిన కొందరు నాయకులను పోతన్ శెట్టిపల్లి చౌరస్తా వద్ద దింపి అక్కడి నుండి పైతర గ్రామమునకు వెళుతుండగా వరిగుంతం సమీపంలోని సబ్ స్టేషన్ వద్ద గుర్తుతెలియని దుండగులు అనిల్ కారును వెంబడించి అడ్డగించారు.అనిల్ కారు ఆపి కారుడోరు తీస్తుండగా గుర్తు తెలియని దుండగులు అతి సమీపం నుండి కాల్పులు జరుపగా కుడి జబ్బ



నుండి బుల్లెట్లు దూసుకెళ్లాయి.దీంతో తీవ్ర గాయాలైన అనిల్ ను చికిత్స నిమిత్తం మెదక్ పట్టణంలోని కేర్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందారని ధ్రువీకరించడంతో పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి



తరలించారు.అక్కడ అనిల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించగా బుల్లెట్ గాయాలు అయినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా బుల్లెట్లు లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి అనిల్ ను చంపడానికి ఇదివరకే రెక్కీ చేశారా.? అనిల్ ను చంపడానికి హైదరాబాద్ నుంచే అనిల్ కారును వెంబడించారా..? హత్యలో స్థానికుల ప్రమేయం ఉందా.? భూతగాదాల్లో కారణం ఏమైనా ఉన్నాయా.? అనేక కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# హత్య చేసిన వారిని కఠినమైన శిక్ష విధించాలి

**దళిత సంఘాల డిమాండ్..**

**కొల్చారం,జూలై15(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కేంద్రమైన,గుల్షన్ క్లబ్ వద్ద మంగళవారం దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ. సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి,మరెల్లి అనిల్ పై తుపాకులతో దాడి చేసి హత్య చేసిన వారిని,కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు.ఈ దేశంలో దళితులుగా పుట్టడమే నేరమాని ప్రశ్నించారు.దేశంలో ఇంత పెద్ద చట్టాలు ఉన్నప్పటికీ కూడా దళితులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనిల్ ను హత్య చేసిన వారిని తక్షణమే పట్టుకొని,కఠిన శిక్షించాలని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు.లేకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్,ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆస్త్రగల్ల బాల్ రాజ్,బిజెస్ వ్యవస్థాపక అధ్యక్షులు గొషికే యోహాన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గడ్డం ప్రభాకర్, టిఎమ్మార్పీఎస్ జిల్లా



అధ్యక్షులు బంగరిగల్ల దుర్గయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరికెల ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ హవేలీ ఘణపుర్, మండల అధ్యక్షులు ఏం సంజీవులు రవి రాజు,పుర్ర మహేష్ ఉషన్ గల్ల బాబయ్య నాయకులు, శ్రీనివాస్ ప్రవీణ్ జాన్ ప్రతాప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ భగయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్,జూలై15 (సూర్యరేఖ)** రామంతాపూర్ బగాయత్ వెంకట సాయినగర్ కాలనీ సర్వే నెంబర్ 40 ,40/ఏ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో మంజురై ప్రారంభోత్సవం జరగాల్సిన బ్రిడ్జ్ స్థలాన్ని మంగళ వారం కాలనీవాసులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. బాక్స్ కల్వర్టు పనులను వచ్చేవారంలో ప్రారంభిస్తానని,వాటితోపాటు కాలనీలో డ్రైనేజీ లైన్లు సీసీ రోడ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం నాగేశ్వరరావు,బోసానీ పవన్ కుమార్ సర్వే సత్తయ్యయాదవ్,రమేష్ గౌడ్,ఎ.విజయేందర్ రెడ్డి, శంకర్,రమేష్ యాదవ్ హుస్సేన్,శివ యాదవ్,ఐలేష్ యాదవ్ గోపాల్ అశోక్ గోవింద్ శీను పరశురాం,కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జెర్సీ-డీ మార్ట్ లైన్ రోడ్డు పనులను పరిశీలించిన ఐలా కమిషనర్



**ఉప్పల్,జూలై15(సూర్యరేఖ)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో జర్సీ నుండి డీమార్ట్ లైన్ రోడ్డు పనులను ఐలా కమీషనర్ ప్రభాకర్,సోసియేషన్ సభ్యులు పరిశీలించారు.జెర్సీ నుండి డీమార్ట్ లైన్ వరకు రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా 20 రోజులలో పూర్తి చేస్తామని ఐలా అధికారులు తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు ఐలా కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.రోడ్డు అద్వానంగా మారడం వలన ఆ రోడ్డు కుండా వెళ్లే కార్మికులు ప్రజలు కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఐలా కమిషనర్ కు గంధం నాగేశ్వరరావు వివరించారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియొజకవర్గం బీఆర్ఎస్ నాయకులు,తుడి జాన్,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి..



**నిజాంపేట,జూలై15(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళ వారం గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.ఈ మేరకు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెల్ల సిద్ధ రాములు(50) రోజు మాదిరిగానే అతని వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి రాగానే ఛాతిలో నొప్పి వస్తుందని కింద కుప్పకూలి పడిపోయి మరణించడం జరిగింది. అందరితో కలివిడిగా ఉండే సిద్ధరాములు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోను బాధితుడికి అప్పగింత..




**నిజాంపేట,జులై15(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన షేర్ల ప్రదీప్ గత సంవత్సరం తన మొబైల్ ఫోన్ ను గ్రామంలోనే మార్గమధ్యలో పోగొట్టుకున్నాడు.అతను వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ట్రాప్ చేసి బాధితుడుకి తన యొక్క ఫోన్ అందించడం జరిగిందని ఎస్ఐ రాజేష్,పేర్కొన్నారు. ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే సీఈఐఆర్ సైట్ లో అప్లై చేసుకోవాలన్నారు. తద్వారా పోయిన ఫోనులో తిరిగి పొందవచ్చన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని రేసులో గడ్డం రవికుమార్.!





**తనకు పదవి కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుని కలిసి విన్నవించిన గడ్డం రవికుమార్**

**ఉప్పల్,జూలై 15 (సూర్యరేఖ)** రాష్ట్ర మంత్రి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా పార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో తాను ఉన్నట్లు గడ్డం రవికుమార్ మంత్రికి వివరించారు. తాను చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం విశేష కృషి చేసినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన సేవలను మంత్రికి వివరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి తనకు ఇస్తే తగిన న్యాయం చేస్తానని వెల్లడించారు. యువతకు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో తనకు అవకాశం కల్పించాలని మంత్రికి గడ్డం రవికుమార్ విన్నవించారు. తనకు అధ్యక్ష పదవి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీలోని మంత్రులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు. తాను మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్ష పదవిలో ఉన్నట్లు గడ్డం రవికుమార్ ప్రకటించారు.

# చర్లపల్లి అభివృద్ధికి నిధుల వరద..!





**పలు అభివృద్ధి పనులకు రూ.4.21 కోట్ల నిధులు మంజూరు..**
**ప్రత్యేక కృషి చేసిన పరమేశ్వర్‌రెడ్డి,బొంతు శ్రీదేవి**

**ఉప్పల్,జూలై15 (సూర్యరేఖ)** కాప్రా సర్కిల్‌లోని చర్లపల్లి డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. డివిజన్‌లోని వివిధ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు ఏకకాలంలో రూ.4.21 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించారు. చర్లపల్లి డివిజన్‌లోని చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు చర్లపల్లి డివిజన్‌లోని మీనాక్షీనగర్ ఆఫీసర్స్ కాలనీ నాగార్జుననగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.51కోట్లు,చర్లపల్లి డివిజన్‌లోని ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.46 కోట్లు మంజూరు చేయించారు.

**సీఎం రేవంతన్న ప్రత్యేక చొరవతోనే నిధుల విడుదల..**
**పరమేశ్వర్‌రెడ్డి**

ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని,దానికి అయ్యే నిధుల విడుదల చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతుందన్నారు. చర్లపల్లి డివిజన్ కు అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధుల ప్రొసిడింగ్ పత్రాలను పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి కాలనీ వాసులకు అందచేశారు ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నగర్ కాలనీ నాగార్జుననగర్ చిన్న చెర్లపల్లి,పెద్ద చెర్లపల్లి ఆఫీసర్స్ కాలనీ,బిన్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కింది







**బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..బిసి ప్రజా ప్రతినిధులు ఫోరం ఆధ్వర్యంలో మహాధర్నా..**
**చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్,జూలై15(సూర్యరేఖ)** బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరమ్ (బీసీపీఫ్) ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద మంగళవారం బిసి నాయకుల మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బీసీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కినదని, బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన రాష్ట్రంలో ఉన్న బీసీలంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఎన్నికలలో పోటీ చేసిన బీసీల బలమేంటో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి బీసీల ఐక్యత చాటుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు కోకొండ జగన్ ముదిరాజ్, బాలకృష్ణ గౌడ్,ముద్దం శ్రీనివాస్ యాదవ్ రామాంజనేయులు శ్యామ్,యాదగిరి, పోచయ్య జిల్లల ప్రవీణ్ నర్సింగ్ నేత,మార్క శ్రీనివాస్ సాయిబాబా గౌడ్, తిరుపతి యాదవ్,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనిల్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి...

**ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ డిమాండ్..**



**నిజాంపేట,జూలై15(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం సబ్ స్టేషన్ సమీపంలో పైతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత అనిల్ దారుణ హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అనిల్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పేరు తెచ్చుకున్న అతని మరణం దళిత జాతికి తీరని లోటు అని అతని హత్య చేసిన దుండగులను ఎంతటి వారైనా పోలీసులు కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ పక్షాన డిమాండ్ చేశారు. అవసరమనుకుంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించాలని ధర్నాకు వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు..




**నిజాంపేట,జూలై15(సూర్యరేఖ)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే బీసీల మహాధర్నాకు నిజాంపేట మండల కేంద్రం నుండి మంగళవారం బీ ఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సిందిగా ప్రభుత్వానికి వారు డిమాండ్ చేస్తూ నేడు తలపెట్టిన ధర్నాకు విజయవంతం చేసేందుకు మా వంతు కృషిగా బయలుదేరుతున్నామన్నారు. రాజకీయాల కోసమే కాదు ఈ బీసీ పోరాటం విద్య ఉద్యోగాలలో కూడా 42 శాతం బీసీలకు అవకాశం కల్పించాలన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉన్నట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 42 శాతం చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలలోకి వెళ్లాలని,లేనియెడల బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్,అబ్దుల్ అజీజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుబ్బ రాజా గౌడ్,అంజాగౌడ్,వెంకట స్వామిగౌడ్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నీరు లేఖ పంటలు ఎండిపోతున్నాయి,రైతంగానికి నీళ్లవ్వడం చేతకాదా..

**కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కు అప్పగించండి,ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం..**
**గున్నాల రంగారెడ్డి**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై15 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగి సుభిక్షంగా ఉంటే అజ్ఞాని రెవంత్ పాలనలో తెలంగాణ రాష్ట్రం తిరోగమనం వెల్లిందని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో రైతంగానికి సాగునీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అన్నదాతలను గొస పెడుతుందని,ప్రస్తుతం రైతాంగానికి సాగు నీరు అందించేందుకు కాళేశ్వరం జోన్ పరిధిలో ఉన్న ప్రాజెక్టులు సిద్దంగా ఉన్నాయని తెలిపారు.రైతంగానికి నీళ్లవ్వడం చేతకాకపోతే కేసీఆర్ కు కాళేశ్వరం ప్రాజెక్టు అప్పగిస్తే మూడు రోజుల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తారని తెలిపారు. ముర్కపు పాలనలో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని కేసీఆర్ సుభిక్షంగా ఉంచితే సీఎం రేవంత్ రెడ్డి అప్పల పాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయానికి సరిపడా సాగునీరు ఉన్నా సరఫరా చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగునీరు లేక రాష్ట్రంలో ఇప్పటికే పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకొచ్చి వ్యవసాయాన్ని వృద్ధి చేయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రంలో వ్యవసాయానికి సాగునీరు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి గున్నాల రంగారెడ్డి హితవు పలికారు.

# హెచ్ బీకాలనీ కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వేలం ప్రక్రియను నిలుపుదల చేయాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేసిన సంక్షేమ సంఘ ప్రతినిధులు**



**ఉప్పల్,జూలై15(సూర్యరేఖ)**మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ మెయిన్ రోడ్ పై కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వేలం వేస్తుంది.ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని,కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి,లతో కలిసి హెచ్ బీకాలనీ ఫేజ్-1అండ్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హెచ్ బీకాలనీ మెయిన్ రోడ్డుపై ఉన్నటువంటి దాదాపుగా 3500 చదరపు గజాలలో హౌసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్ 2016లో జిహెచ్ఎంసి వారు కమ్యూనిటీ హాల్ ని ప్రైవేట్ వ్యక్తులకు నిర్వహణకై హౌసింగ్ బోర్డ్ డిపార్ట్మెంట్ వారు అప్పగించారు.హౌసింగ్ బోర్డ్ డిపార్ట్మెంట్ ఆ కమ్యూనిటీ హాల్ ను అమ్మడానికి నిర్ణయించి ముందు జాగ్రత్తగా మాపై కెవిఎట్ పిటిషన్ ఫైల్ చేసి,స్థానిక కాలనీలా సంక్షేమ సంఘాలకు నోటీసులు ఇవ్వడం జరిగింది.కావున ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకి కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డిలతో కలిసి తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రెండు, మూడు రోజుల్లోనే ఎంపీ ఈటెల రాజేందర్ సహకారం తీసుకొని, ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబుని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫేజ్-2 అధ్యక్షులు వెంకటాచారి, ఫేజ్-1అధ్యక్షులు శివరాంప్రసాద్,గోవిందరెడ్డి,శివాజీ చంద్రమోహన్ ఉల్లెం బాలరాజు,దేవేందర్ కుమార్, భవన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పరిచయ వేదిక కార్యక్రమం**

**నిజాంపేట,జూలై15(సూర్యరేఖ)**మండల కేంద్రంలో మంగళవారం తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు అమర సేనా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్,కాంగ్రెస్ పార్టీలో చేరినందున ముఖ్య కార్యకర్తల పరిచయ వేదిక కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న టువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు రైతులకు రుణమాఫీ రైతు భరోసా ఉచిత 200 యూనిట్ల కరెంటు,ఉచిత బస్సు ప్రయాణం ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. అలాగే 17న డాక్టర్ మోహన్ నాయక్ తో పాటు మండలంలో పలువురు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు నియోజకవర్గ మంత్రి వివేక్,ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,పంజామహేందర్, నసీరుద్దీన్,ఆకుల బాలయ్య పుట్టి అక్షయ్ కుమార్ యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్ బాగులు గౌడ్ జెల్లా లక్ష్మణ్ గౌడ్,రవి నాయక్ శ్రీనివాస్ నాయక్,నీలం కనకరాజు, అంజిరెడ్డి ఋషికేష్ శ్రీశైలం,బోయిని చంద్రం నాగరాజు శ్రీనివాస్ మెట్టు వెంకట్ చందు,బన్నీ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న క్యూన్యూస్ కార్యాలయంపై దాడి అమానుషం

## దాడిని ఖండిస్తూ బిసి సంక్షేమ సంఘం నిరసన



**మందమర్రి,జులై 15(సూర్యరేఖ)** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై హత్యాయత్నంకు పాల్పడి క్యూన్యూస్ కార్యాలయంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫాలోవర్స్ జరిపిన దాడి అమానుషమని,దాడిని ఖండిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందర మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్,లు మాట్లాడుతూ...కవిత ప్రోద్బలంతోనే ఆమె అనుచరులు కార్యకర్తలు క్యూన్యూస్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని,మీడియా సంస్థలపై దాడులు చెయ్యడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపి,రేపు బిసి రాజ్యాధికారాన్ని సాధించే దిశగా పయనిస్తున్న తరుణంలో బీసీ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న బీసీ నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చేసిన దాడి కేవలం ఆయనపై చేసిన దాడి కాదని, యావత్ తెలంగాణలోని రెండు కోట్ల బీసీలపైన చేసిన దాడిగా అభివర్ణించారు.గతంలో అధికారంలో ఉన్న సమయంలో ఏనాడు బీసీల కోసం ఆలోచించని వాళ్ళు నేడు బీసీల పట్ల కపట ప్రేమను చూపిస్తూ, బీసీ బిడ్డ మీద చేసిన దాడిని ముక్త కంఠంతో ఖండించాలని కోరారు.తెలంగాణ యాస,భాషల పట్ల అవగాహన లేని వాళ్ళు నేడు బీసీ బిడ్డ చట్ట సభల్లో కూర్చుంటే ఓర్వలేక అనగ దొక్కే కుట్రలను తెలంగాణ సమాజం గమనిస్తుందని,ఇకనైన వారి వైఖరి మార్చుకోవాలని హితవుపలికారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ నాయకులు జాడ క్రాంతి కుమార్,పారుపెల్లి శివరామకృష్ణ,చింతల రమేష్, రెడ్డి అయిలయ్య మొగిలిచెర్ల రాజేష్,రవి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సెల్ ను ఏర్పాటు చేయాలి..

**వర్సిటీ వీసీ ఆల్దాస్ జానయ్యను కోరిన బీసీ ఉద్యోగులు, విద్యార్థులు**



**రాజేంద్రనగర్,జులై15(సూర్యరేఖ)** ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగులు,విద్యార్థుల కోసం బీసీ సెల్ ను ఏర్పాటు చేయాలని వర్సిటీ వీసీ ఆల్దాస్ జానయ్యను కోరారు.ఈ మేరకు వీసీని వారు మర్యాదపూర్వకంగా కలిసి బీసీ సెల్ ఏర్పాటు చేయడానికి వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఇప్పటికైనా ఎవరి హక్కులకు వారు పోరాటం చేయాలని,వైస్ ఛాన్సలర్ సూచన ప్రాయంగా తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు బిసి సెల్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ మేరకు వీసీ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో బిసి టీచింగ్ ఉద్యోగులు డాక్టర్ సతీష్ డాక్టర్ చైతన్య,బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షపతి,ప్రధాన కార్యదర్శి దశరథ్,వైస్ ప్రెసిడెంట్ ఎం.రమేష్ ఉపాధ్యక్షులు ఎం.మురళి,కోశాధికారి కవిత,కిరణ్ జనార్ధన్ గణేష్,రజినీకాంత్,ఇతర ఉద్యోగులు,బిసి విద్యార్థి సంఘం నాయకులు లోకేష్,మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సామజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు పోరాటం ఆగదు.




**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 15 (సూర్యరేఖ)**బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం బీ.సీ.పీ.యఫ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ బీసీల మహాధర్నాలో బీఆర్ఎస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ సీ హెఛ్ ఆనంద్ కుమార్ గౌడ్ నాయకులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి సామజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ చేతిలో మోసపోవద్దు..

**చెన్నూర్ సీఐ దేవేందర్ రావు**




**మంచిర్యాల జిల్లా,జులై 15 (సూర్యరేఖ)** చెన్నూర్ పట్టణంలోని ఆదర్శ్ నగర్ కి చెందిన రత్న రాజేశ్ రెడ్డి అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం సైబర్ క్రైమ్ మోసగాళ్ళ చేతిలో రూపాయలు రూ.50 వేలు పోగొట్టుకోవడం జరిగింది.వెంటనే పోలీసు స్టేషన్ కి వెళ్ళిన బాధితుడు తన సమస్య తెలుపగ చెన్నూర్ టౌన్ పిఎస్ ఇన్స్పెక్టర్ ఒఫ్ పోలీసు పి.దేవేందర్ రావు కేసు నమోదు చేసి ఫైల్ చేశారు.ఇన్వెస్టిగేషన్ చేసి సైబర్ మోసగాడి అక్కౌంట్ నుండి విక్టిమ్ రాజేశ్ రెడ్డి అక్కౌంట్ కి రూ.16వేలు ట్రాన్స్ఫర్ ఆర్డర్ కాపీ ని మంగళవారం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు మాట్లాడుతూ...ప్రజలు అంధరు సైబర్ క్రైమ్ మోసగాళ్ళ వలలో పడకుండా జాగ్రతగా ఉండాలని,ఒకవేళ ఎవరైనా సైబర్ క్రైమ్ కి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు.ఈ కీలక కాలాన్ని గోల్డెన్ అవర్ అని అంటరాని తెలియజేశారు.ఈ ఇన్వెస్టిగేషన్ లో చాకచక్యంగా వ్యవహరించిన చెన్నూర్ పిఎస్ సైబర్ వారియర్ ఎన్ జీవన్ రావు కు సిఐ దేవేందర్ రావు అబినంధించారు.

## విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఈ నెల 17న ఆయుర్వేద వైద్య శిబిరం

**మందమర్రి,జులై15,(సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17 వ తారీఖున ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కీళ్లు,మోకాళ్ల నొప్పులు,బిపి, షుగర్,పక్షవాతం అజీర్ణం మలబద్ధకం అస్తమా స్త్రీ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులకు గురువారం ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిఈఆర్ క్లబ్ లో (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద,హైదరాబాద్) ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని,ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు,కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం తెలిపారు.

# హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి





**కొల్చారం,జులై15,(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని పైతర గ్రామానికి చెందిన దళిత నేత మారెల్లి అనిల్ హత్య జరిగిన స్థలానికి మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు.సంఘటన స్థలాన్ని పరిసర ప్రాంతాలను పరిశీలించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.హత్య కేసులో అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు నిందితులను తొందరలోనే పట్టుకుంటామని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు.కొల్చారం పోలీస్ స్టేషన్లో మంగళవారం ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సోమవారం రాత్రి కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద కారు రోడ్డు ప్రక్కన ఉన్న కల్వర్టును ఢీకొని పైతర గ్రామానికి చెందిన అనిల్ మృతి చెందినట్లు పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం వచ్చినట్లు తెలిపారు.మెదక్ రూరల్ సిఐ



రాజశేఖర్ రెడ్డి కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ సోమవారం రాత్రి సంఘటన స్థలాన్ని చేరుకొని అన్ని కోణాల్లో విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.పోలీసులు శవాన్ని పరిశీలించగా ఒంటిపై జీరో పాయింట్ త్రీఎంఎం సైజులో తుపాకీ గాయాలు కనిపించడంతో అనుమానంతో పరిశీలించగా 4 సేల్స్ లభ్యమైనట్లు తెలిపారు. శవ పంచనామా నిర్వహించగా శరీరములో 4 బుల్లెట్లు ఉన్నట్లు అందులో 2 బుల్లెట్లు బయటకు తీసినట్లు మరో 2 బుల్లెట్లను వైద్య నిపుణులతో వెలికితీయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో మెదక్ ఏఎస్పి మహేందర్,మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్,మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి,లు పాల్గొన్నారు.ఇది ఇలా ఉండగా మెదక్ జిల్లా ఆసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.నర్సాపూర్ నియోజక వర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి,డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సమ్మన్నగారి రవీందర్ రెడ్డి,ఆసుపత్రి వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షిస్తూ మాట్లాడారు. కొల్చారం మండలంలోని కాంగ్రెస్ బీ ఆర్ఎస్ బిజెపి దళిత సంఘాలు ఆసుపత్రికి చేరుకొని అనిల్ కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలిపారు.

# ఉద్యోగులు సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి





గైర్హాజరు ఉద్యోగులకు జిఎం.దేవేందర్ కౌన్సిలింగ్

**మందమర్రి,జులై15(సూర్యరేఖ)** సింగరేణి భూగర్భ గనులలో విధులు నిర్వహించే కార్మికులు హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాటుపడాలని ఏరియా జి ఎం జి.దేవేందర్ కోరారు.మంగళవారం కాసిపేట 1, కాసిపేట 2 గనిలో విధులు నిర్వహిస్తూ 100 హాజర్లు పూర్తి చేయని కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు మంగళవారం మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో జిఎం కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ. విధుల కు సక్రమంగా హాజరు కాకుండా గైర్హాజరు అయితే ఉద్యోగి కుటుంబం ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సంస్థ కూడా నష్టపోతుందని అన్నారు.ఈ రోజుల్లో ప్రైవేటు సంస్థల్లో చిన్న ఉద్యోగం సంపాదించడం కష్టమైన పని అని,అలాంటిది ప్రతిష్టాత్మక సంస్థ అయిన సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావించాలని అన్నారు.ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలను యాజమాన్యం అందిస్తున్నదని దేశ అభివృద్ధిలో తల వంతు బాధ్యతను నిర్వర్తించడం కర్తవ్యంగా భావించాలని గైర్హాజరు ఉద్యోగులకు జిఎం సూచించారు.యువ కార్మికుల తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని,ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగ ఆవశ్యకతను తెలియజేస్తూ ఉద్యోగం కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్,కేకే డిస్పెన్సరీ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కల్తీ నూనె దందా రోజురోజుకు పెరిగిపోతుంది

**కామారెడ్డి,జూలై 15(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా లో కల్తీ నూనె దందా రోజురోజుకు విస్తరించిపోతూ ప్రజల ఆరోగ్యానికి భారీ ప్రమాదాన్ని కలిగిస్తుంది అధిక లాభాల కోసం నాణ్యమైన వంటనూనె పేరుతో నాసిరకంలో నూనెను మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు.ముఖ్యంగా హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు స్వీట్ ఫుడ్ విక్రయాలు దీని ప్రధాన వినియోగదారులుగా మారుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మూడు ఆయిల్ మిల్ల నుంచి పక్కన ఉన్న మెదక్ నిజామాబాద్, కరీంనగర్ జిల్లాకు ఇక్కడినుండే వంటనూనె సరఫరా అవుతుంది.దీనికి తోడు తక్కువ ధరలో ఎక్కువ లాభాలు పొందేందుకు కల్తీను నేను తయారు చేస్తూ డబ్బాలో నింపి విక్రయిస్తున్నారు. దీంతో ప్రజలు ఆరోగ్యానికి భారీ ప్రమాదాన్ని కలిగిస్తుంది.కల్తీ గాళ్ళపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.కల్తీ నూనె కారణంగా ఆరోగ్య సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయి.నాసిరకం వంట నూనెకు కంపెనీ లేబుళ్ల వేసి నాణ్యమైన వంట నూనెగా విక్రయాలు జరుపుతున్నారు. ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టి నాసిరకం వంటనూనెను సీజ్ చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కామారెడ్డి జిల్లా ప్రజలు కోరుతున్నారు




## ఏపిఓ రజియా సుల్తానాను సన్మానించిన ఎంపీడీఓ, కాంగ్రెస్ నాయకులు



**మందమర్రి,జులై15(సూర్యరేఖ)**సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ హైదరాబాద్ నుండి ఇటీవల డాక్టరేట్ అందుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఈజిఎస్ ఎపివో రజియా సుల్తానాను ఎంపీడీవో రాజేశ్వర్,కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్ మాట్లాడుతూ...సామాజిక సేవ అనే అంశంపై ప్రజా సుల్తానా నిర్వహించిన పరిశోధనకు గాను తెలుగు యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమని అన్నారు.సమాజానికి ఆమె చేసిన కృషికి,ప్రతిభకు గుర్తింపుగా పలితం దక్కిందని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏపీఓగా విధులు నిర్వహిస్తూ నిరుపేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా వారి కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి డాక్టరేట్ సాధించడం గర్వకారణం అని అన్నారు.మండలంలోని ప్రతి ఒక్క ఉద్యోగి సామాజిక సేవే పరమావధిగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, రాజన్న కాపురపు సతీష్,నీలం ఆనంద్,రేగుంట రాజయ్య,ఉప్పరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షనీయం..

ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...



**కామారెడ్డి,జూలై15(సూర్యరేఖ)** కులమతాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామనీ అన్నారు.బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని అన్నారు.చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మంగళవారం మున్నూరు కాపులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు.మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు.మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు.వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు.టిఎస్పీ పిసి మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్,రౌతు కనకయ్య మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, తూడి ప్రవీణ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్,డాక్టర్ జెఎన్ వెంకట్,చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ,కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా,ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లు రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు,జిల్లా అధ్యక్షులు ప్రతినిధులు నక్క మల్లేష్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలో కనీసం చెత్త తీసే పరిస్థితి లేదు

**తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత**

**జగిత్యాల**ప్రజాపాలన పేరుతో అధికారంలో కొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చెత్త తీసే పరిస్థితి లేదని తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ అన్నారు.మంగళవారం జగిత్యాల రూరల్ మండలం రఘురాముల కోట గ్రామంలో జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత- సురేష్నాయకులతో కలిసి శ్రమ దానం చేశారు.. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చెత్త తీసే పరిస్థితి లేని ఈ ప్రజా ప్రభుత్వం అందుకే మా నాయకుల తో కలిసి ఈ రోజు చెత్త తీసే కార్యక్రమం పెట్టుకునమని దీనితోనైనా ప్రభుత్వనికి కన్ను విప్పు కలగాలని అన్నారు.

# మహిళా సంఘాలకు ఆర్థిక భరోసా

**మహిళా సమాఖ్యకు బ్యాంకు లింకేజీ రుణం**
**రూ.20 కోట్ల 56లక్షల సీతక్క**

**కామారెడ్డి,జూలై15(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు రూ.5 కోట్ల 28 లక్షల వడ్డీ రాయితీ చెక్కును,లోన్ భీమా కింద రూ.22 లక్షల చెక్కును,ప్రమాద భీమా కింద ముగ్గురు సభ్యుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున రూ.30 లక్షల చెక్కు ను అందించారు. ఈ సందర్భంగా మంత్రి ధనసారి అనసూయ సీతక్క మాట్లాడుతూ.మహిళాశక్తి చాలా గొప్పదని కోటి మంది మహిళను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. మహిళల ను అభివృద్ధిలో భాగస్వాములను చేయాలనే మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని తెలిపారు.ఉక్కు మహిళ ఇందిరా పేరుతొ ఇందిరా మహిళా శక్తి పథకానికి ఆ పేరు పెట్టడం జరిగిందన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధి చెందెందుకు రూ.28 కోట్ల వడ్డీలేని రుణాలను గత సంవత్సరం ఇచ్చిందన్నారు. వందల రూపాయల నుండి కోట్ల రూపాయలు సంపాదించే స్థాయికి రాష్ట్రంలోని ఐకెపి మహిళా సంఘాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కొరకు సోలార్ విధ్యుత్, పెట్రోల్ పంపు,లాంటి వ్యాపారాలను మహిళ సంఘాలతో ప్రారంభిస్తున్నామని తెలిపారు.పసుపు వేరే రాష్ట్రాలలో మార్కెటింగ్ చేసే విధంగా జిల్లాలోని మహిళా సంఘాలు ఎదగాలన్నారు. ఫ్రీగా ప్రయాణించడమే కాకుండా ఆర్టీసీ బస్ లకు



ఓనర్లను కూడా మహిళలను చేయడం జరిగిందని వివరించారు.మహిళా సంఘాలకు గోదాములను కూడా అందించెందుకు ప్రభుత్వం ఆలోచనలో ఉందన్నారు.ప్రభుత్వ బడులలో యూనిఫామ్ కుట్టడం ద్వారా గత సంవత్సరం రూ.30 కోట్లలను మహిళా సంఘాలు అర్జించాయని వెల్లడించారు.ప్రభుత్వ హాస్టల్ లలో సరుకులు సరఫరా చేసేందుకు మహిళా సంఘాలకు అప్పగించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తోందని,మీరు పట్టుదలగ ఎదగాలని సూచించారు.క్రమశిక్షణతో మీరు తీర్చే అప్పులు ఆదర్శగా నిలుస్తున్నాయ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బంది పడే లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానిలో రుణాలను మహిళా సంఘాల ద్వారా అందిస్తామని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ప్రమాద భీమా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితం కాదని శృజనాత్మకంగా అలోచించి సొంతగా చిన్న చిన్న వ్యాపారాలు,బృందంగా ఇతర వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు సంఘం సభ్యులకు కష్టకాలంలో ఓదార్పు,ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు.మహిళలందరు సభ్యులుగా చేరాలని సూచించారు.ఎవరిమీద ఆధార పడకుండా బ్యాంక్ లింకేజి రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారావేత్తలుగా ఎదగాలని వెల్లడించారు.

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ...**
మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలను అందిస్తుందని అన్నారు.అర్హులకు వారం రోజుల్లో రేషన్ కార్డులను అందిస్తామన్నారు.మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించినందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మాట్లాడుతూ...**
జిల్లాలో మహిళా సంఘాల కోసం సోలార్ యూనిట్, పెట్రోల్ బంక్ ప్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.జిల్లా కేంద్రంలో మహిళ శక్తి సంఘం భవన నిర్మాణం జరుగుతుంది.జిల్లాలో మహిళా సంఘాలకు అత్యధిక రుణాలు అందించి రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందామన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నాగన్న బావి నమూనాతో సిల్వర్ పిలిగ్రిలో ప్రత్యేకంగా చేయించిన జ్ఞాపికను మంత్రికి అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సెర్ఫ్ సీఈఓ నగేష్,డిఆర్డిఓ సురేందర్, అధికారులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్ ధనసరి అనసూయ సీతక్క .

**కామారెడ్డి. జూలై 15(సూర్య రేఖ)** మంగళవారం కలెక్టరేట్ లో రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వాన్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు,జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు,లతో కలిసి జిల్లాస్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క. మాట్లాడుతూ వానాకాలం ప్రారంభమై దోమలు అధికంగా పెరిగి అవి కాటు వేయడం వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు త్వరగా వ్యాపించేందుకు ఇది సరైన సమయమని,ఈ సమయంలోనే అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాలు మరియు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు.త్రాగు నీరు కలుషితమైతే డయేరియా వ్యాపిస్తుందని త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లను సరి చూసుకోవాలని,ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగునీటి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి అందులో జిల్లా మండల స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను చేర్చి పర్యవేక్షించాలని అన్నారు. ప్రతివారం రెండుసార్లు డ్రైడేగ నిర్వహించాలని అన్నారు.దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జిల్లా లోపల వేరే వేరే ప్రాంతాల్లో సర్దుబాటు చేయాలని అన్నారు.హైరిస్క్ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర మందులు,పాముకాటు, కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు.24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని అన్నారు.ఎల్లారెడ్డి ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ను కేటాయించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా మాట్లాడుతాను అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇకనుండి పరుగేట్టాలని అన్నారు.ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందుగా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇల్లు నిర్మాణం కొనసాగిన కొద్దీ అందించే పేమెంట్ పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని,ఇసుక సరఫరాకు ఒక సిస్టమ్ ఏర్పాటు చేసుకువాలన్నారు.ఇసుక రవాణకు ట్రాక్టర్ చార్జీలు లబ్ధిదారులకు భారం కాకుండా అధికారులు ఫిక్స్ చెయ్యాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టని వారు ఎందుకు కట్టడం లేదో జిల్లాలో 5 రోజులు ప్రత్యేక డ్రైవ్ చేసి



తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వంను నమ్ముకొని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. అదికారులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.మిషన్ భగీరథ అధికారులు గ్రూప్ పెర్పాటుచేసుకొని ఏ ఒక్క గ్రామంలో కూడా సమస్య రాకుండా త్రాగునీరు సరఫరా చెయ్యాలన్నారు.అలాగే పట్టణాల్లో కూడా సరఫరా చెయ్యాలన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా మంజూరై టెండర్ స్థాయిలో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలని,ఇందిరా మహిళా శక్తి భవనం నవంబర్ లో ప్రారంభించేలా డే అండ్ నైట్ పనిచెయ్యాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు త్వరగా పూర్తి చెయ్యాలని సూచించారు. ఇవి పూర్తయితే మళ్ళీ మిగతా వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.14 వేల 500 అంగన్వాడీ పోస్టులను త్వరలో ప్రభుత్వం భర్తీ చేయనున్నదని తెలిపారు.ఎరువుల కొరత లేకుండా వ్యవసాయశాఖ మంత్రితో మాట్లాడి జిల్లాకు అవసరమైన ఎరువులను సరఫరా చేయిస్తానన్నారు. పేదలను ఇందిరమ్మ ఇండ్లలోకి పంపించినప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. అధికారు లు ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధికి కృషిచేయ్యాలన్నారు. బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేదవారికి సంభందించిన అంశం పేమెంట్ త్వరగా వచ్చేలా చూడాలిని క్షేత్రస్థాయిలో అధికారులు తిరగాలన్నారు.దూరంలో ఉండే ఇసుకను తీసుకు రావడానికి టిప్పర్ లకు అనుమతివ్వాలి.ప్రతీ అంగన్వాడీకి ఖచ్చితంగా త్రాగునీరు మరుగుదొడ్లు నిర్మించాలన్నారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ సెట్కార్...ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక,మొరం ప్రాబ్లెమ్ లేకుండా చూడాలని కామారెడ్డి పట్టణానికి సమస్య రాకుండా త్రాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ వారంలో రెండు రోజులు డ్రైడే నిర్వహిస్తున్నామని, అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రెగ్యులర్ గా శానిటేషన్ కార్యక్రమాలు చేపడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పూర్తిగా అందుబాటులో ఉన్నారన్నారు.ఇందిరమ్మ గృహ నిర్మాణంలో జిల్లా,రాష్ట్ర స్థాయిలో 4 స్థానంలో ఉందన్నారు. నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు నిర్మించుకునేందుకు ముందుగా ఎస్ హెచ్ జి నుండి రుణాలు ఇప్పిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడం ఇష్టం లేని వారి నుండి రాతపూర్వకంగా తీసుకొని మంజూరైన ఇందిరమ్మ ఇల్లు క్యాన్సలేషన్ కు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగాప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ. గ్రామాలలో క్రమం తప్పకుండా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలి,డెంగ్యూ ఐరిస్క్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే అధికారులు సరిచేసి ఇండ్ల నిర్మాణాలకు ప్రారంభించాలి.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను అపద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర,జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,జిల్లా అదనపు ఎస్పీ చైతన్య,జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి..పేదల పాలిట వరం

**మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాంచందర్**



**మందమర్రి,జులై15(సూర్యరేఖ)**ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని,అత్యవసర సమయాల్లో పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని,నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ కోరారు.మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన ఆగిడి లక్ష్మికి మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం రామ్ చందర్ అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపత్కాలంలో పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని అన్నారు.నిరుపేదల సంక్షేమం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఒడ్నాల కొమురయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దాల రాజయ్య, సీనియర్ నాయకులు కామెర బాలయ్య,దుర్గం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు పొన్నారం గ్రామంలో డ్రైడే



**మందమర్రి,జులై15(సూర్యరేఖ)** సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పొన్నారం గ్రామ ప్రజలకు వివరిస్తూ గ్రామ కార్యదర్శి ఎస్.హరీష్ ఆద్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం పొన్నారం గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు ప్లాస్టిక్ డబ్బాలు పాత కుండలు పనికిరాని వస్తువులను ఉంచుకో రాదని, దానిలో వర్షం నీరు పడి దోమల లార్వా మృతి చెంది డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని తెలిపారు.దోమ పుట్టుక, వాటి వల్ల వచ్చే వ్యాధుల గురించి,నివారణ గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈద లింగయ్య,గ్రామ ఆశ వర్కర్ మాసు సుజాత,వేల్పుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో నష్టపోయాం..

**పనులు చేయించిన మహిళల ఆవేదన..**




**రామాయంపేట,జూలై 15 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని అమ్మ ఆదర్శ (మండల ప్రాథమిక ఉర్దపాఠశాల)లో పనులు చేయించిన ఓబీ మహిళలు తాము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు కాగా నజీమా బేగం,మరో మహిళ నజీమా బేగం కలిసి పాఠశాలలో రెండు ట్యాంకులు నిర్మించడానికి పనులు చేపట్టారు. వాటితో పాటు బెడ్డు పోయించి రింగులు వేయడం జరిగిందని తెలిపారు.పనులు పూర్తఅయ్యే సమయంలో రెండు ట్యాంకులకు మంజూరు రాలేదని కేవలం ఒక ట్యాంకు మాత్రమే నిర్మించాలని,గతంలో ఉన్న ఇరిగేషన్ ఏఈతో పాటు హెచ్ఎం చెప్పడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.బయట వడ్డీకి తెచ్చి పనులు చేయిస్తే తమపై కక్షతో ఇలా అడ్డుపడడం మంచిది కాదన్నారు.పాఠశాలలో బాత్రూంలో టైల్స్, విద్యుత్ వైరింగ్ ఫ్యాన్లు చేయించడం జరిగిందన్నారు. తాము నిర్మిస్తే రెండు మంజూరు వస్తాయని,మాకు ఇవ్వడం వల్ల ఒక ట్యాంకి మంజూరు వచ్చిందని చెప్పడం బాధాకరమన్నారు.వచ్చిన బిల్లులో కూడా తాము చేసిన పనులకు సరిపడే విధంగా రాలేదని ఈ విషయంలో తాము ఆ డబ్బులను కూడా తీసుకోలేదని ఓబిలు చెప్పారు.మీరు డబ్బులు తీసుకోకుంటే వాపస్ వెళ్తాయని చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిత్తశుద్ధితో పనులు చేస్తే తీర ఇలా అన్యాయం చేయడం సమంజసం కాదని అంటున్నారు.కేవలం ఈ పనులు వారికి అప్పగించకపోవడం వల్లే ఇలా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఈ విషయంలో మండల విద్యాధికారి శ్రీనివాసును వివరణ అడుగగా ఎస్టిమేట్ ప్రకారం తాము వచ్చిన నిధులను ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్టిమేట్ వచ్చిన విధంగా బిల్లులు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెప్తున్నారు.ఇది ఏమైనా పనులు చేసిన తమకు అన్యాయం జరిగిందని,మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మండలంలోని దాదాపు అన్ని పాఠశాలలో కూడా పనులు చేసిన మహిళలకు సరైన బిల్లులు సమయానికి రాక అవస్థలు పడుతున్నారనే సమాచారం.ఇప్పుడు ఉన్న ఇరిగేషన్ ఏఈ సూర్యకాంత్ ను వివరణ కోరగా నేను రామాయంపేటలో అందుబాటులో లేను నేను తర్వాత చూస్తానని అడిగి తెలుసుకుంటానని చెబుతున్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్





**రామాయంపేట,జూలై15 (సూర్యరేఖ)** రామాయం పేట మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు.మహిళలను ఆర్థిక అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం నుండి రుణాలు మంజూరు చేసి వ్యాపారాలు ఏర్పాటు చేసేందుకు మెప్మా కృషి చేస్తుందని మెప్మా పిడి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.ఫుడ్ ఫెస్టివల్ లో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన నిర్వహించారు.ఈ మేళాలో ఉత్పత్తుల ప్రదర్శన ద్వారా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అమ్మకాలు జరిపే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని పిడి సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ దేవేందర్,మున్సిపల్ సిబ్బంది కాలేరు ప్రసాద్.మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనర్ ముందు లొంగిపోయిన దళ సభ్యులు







**రామగుండం,మంచిర్యాల,జులై 15 (సూర్యరేఖ)** మంగళవారం రామగుండం కమిషనరేట్ అంబర్ కిషోర్ జా ముందు దళ కమిటీ సభ్యులు స్వయంగా లొంగిపోయారు.అత్రం లచ్చన్న ఆలియాస్ గోపన్న చతిస్గడ్ భాస్కర్ కమిటీ దళ సెక్రెటరీ అరుణ,అనిత లు లొంగిపోయారు.వారికి రివార్డుగా 25 లక్షల చొప్పున అంబర్ కిషోర్ జాకమిషనర్ చెక్కులు అందజేశారు.ఆత్రం లచ్చన్న మావోయిస్టు పార్టీలో నాలుగు దశాబ్దాలుగా పనిచేశారని 1993లో సిపిఐఎల్ పార్టీలో చేరి చెన్నూర్ ధలసభ్యుడిగా పనిచేశారని ఆయన తెలిపారు.లచ్చన్నపై 35 కేసులు ఉన్నాయని, 1989లో ఆరునను తను వివాహం చేసుకున్నట్లు తెలిపాడు. ఇతనిపై కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని 14 కేసులు ఉన్నాయని, మావోయిస్టులు అజ్ఞాతం వీడి జన సమూహంలో కలవాలని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు కాకుండా పోలీసుల సహాయ సౌకర్యాలు ఉంటాయని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల్ డిసిపి ఎగ్గిడి భాస్కర్ అడిషనల్ డిసిపి రాజు,జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ కోటపల్లి ఎస్ఏ రాజేందర్,నీల్వా ఎస్ఐ.శ్యామ్ పటేల్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# శానిటేషన్ సంగతి అంతేనా

**కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ దిన దినం విస్తరిస్తుండగా పారిశుధ్య సమస్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. శివారు గ్రామాలు విలీనం కావడంతో గతంలో ఉన్న 60 డివిజన్లు 66 గా మారాయి. ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని కీలకమైన పారిశుధ్య వి భాగం ఒక ఔట్ సోర్సింగ్ అధికారి చేతిలో ఉంది. ఒకప్పుడు పారిశుధ్య విభాగంలో అవార్డులు అందుకున్న కరీంనగర్ నగరపాలక సంస్థ నేడు అస్తవ్యస్తంగా మారింది.నగరపాలక సంస్థ పరిధిలో 92 మంది ఉద్యోగులు పారిశుధ్య విభాగంలో పనిచేస్తుండగా 1100 మంది వరకు ఔట్ సో ర్సింగ్ కింద పనిచేస్తున్నారు. ప్రతి డివిజన్ ఒక జవాను, జవాను కింద 11 నుంచి 15 మంది వరకు పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. జవాన్లపైన సానిటరీ ఇన్స్పెక్టర్లు పని చేస్తున్నారు. అయితే ఒకరిపై ఒకరి నియంత్రణ కొరవడడంతో పారిశుధ్య విభాగం అస్త వ్యస్తంగా మారి నగరంలో పారిశుధ్యం పడకేసింది. మొన్నటి వరకు పాలకవర్గం ఉండగా ఆయా డివిజన్ల పరిధిలో కార్పొరేటర్లు తమ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రయత్నించేవారు.ఇప్పుడు డివిజన్ల వారీగా ని యమించిన అధికారులు ఇతర వి భాగాలకు చెందినవారు కావడం, వారు త మ తమ శాఖల్లో తలమునకలై ఉంటుండడంతో డివిజన్లలో పారిశుధ్య పనులు పర్య వేక్షించేవారు కరువయ్యారు. జవాన్లు ఉద యం 7 గంటల నుంచి కార్మికులు పని దిగే వరకు నాలుగు పర్యాయాలు అటెండెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ అటెండెన్స్ విధానానికి జవాన్లు స్వస్తి పలికి కొన్ని చోట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పారిశు ధ్య ఆటో నిర్వాహకుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుకున్నాయి.కార్మి కులు ఇదేమని అడిగితే ఉద్యోగాల నుండి తీసివేస్తూ భయ భ్రాంతులను సృష్టిస్తున్నారు. నె ల రోజుల క్రితం ముగ్గురు కార్మికులను తొలగించగా బీఆర్డీయూ




కార్మిక సం ఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. మీరు ఆందోళన చేస్తున్నా రు కనుక మిమ్ములను తీసుకోమని అధికారులు హెచ్చరిస్తుండడంతో కార్మికులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు.గతం లో సానిటేషన్ విభాగం ఆ శాఖ పరిధి అధికారుల చేతిలో ఉండేది. గత కమిషనర్ ఔట్ సోర్సింగ్ విభాగానికి చెందిన ఒక అధికారికి అప్పజెప్పి ఫుల్ పవర్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఆయన కిందే సానిటేషన్ విభాగం ఉంది. డీజిల్ కూపన్ల జారీ నుండి పారిశుధ్య విభాగాన్ని ఆయనే పర్యవేక్షిస్తుంటారు. కొందరు జవాన్లు డబ్బులు వసూలు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆ అధికారిని తప్పుదోవ పట్టిస్తుండడంతో పారిశుధ్యం పడకేసింది. పారిశుధ్య విభాగంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు ఎన్విరాన్మెంట్ ఏఈ స్వామిదే బాధ్యత. తొలగించిన పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకుని ఈ విభాగాన్ని చక్కదిద్దాలి. పారిశుధ్య విభాగంలో కార్మికుల సమస్యలను పరిష్కరించి తొలగించినవారిని విధుల్లోకి తీసుకోకుంటే సమ్మెబాట పట్టవలసి ఉంటుంది.

## ఆర్థిక చేయూత..



**ఎల్లారెడ్డిపేట,జూలై 16(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన సంగ మల్లయ్య పెద్ద కూతురు నిర్మల గత నెలలో అనారోగ్య కారణంగా మృతి చెందింది.నిర్మల కూతురు దండవేని సాన్విక పేరు మీద 2006-2007 బ్యాచ్ కు చెందిన విజయ్ కృష్ణ రెడ్డి,పృధ్వీధర్ రెడ్డి,ఆధ్వర్యములో నిర్మల కూతురు దండవేని సాన్వికకు రూ.40వేలను అందజేశారు.ఈ కార్యక్రమములో ప్రశాంత్ శ్రీకాంత్ ఇంతియాజ్ వెంకటేష్ నూకల శ్రీనివాస్, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


## డిప్యూటేషన్ పై వచ్చిన అధికారిని మార్చండి..

**బహుజన సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



**మందమర్రి,జులై15(సూర్యరేఖ)** డిప్యూటేషన్ పై వచ్చిన అధికారిని మార్చి పూర్తిస్థాయి టిపిఓను నియమించాలని మందమర్రి పట్టణ ప్రజల తరఫున బహుజన సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మందమర్రి మున్సిపల్ టిపిఓను బదిలీ చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...మందమర్రి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న టీపీవో అధికారిని రెండు రోజులు మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉండగా,ఆ రెండు రోజులు కూడా పట్టణ ప్రజలకు అందుబాటులో లేక సామాన్య ప్రజల పనులు ముందుకు సాగడం లేదని, టిపిఓ విధులకు సరిగా హాజరు కాకపోవడంతో మున్సిపాలిటీకి ముగ్గురు టీపీబివోలను నూతనంగా నియమించారని,వీరికి పని చెప్పే అధికారిని లేకపోవడంతో ఈ అధికారులకు ఉచితంగా జీతాలు ఇస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్,నాయకులు ఎండి మతిన్ ఖాన్,ఎస్.కె రహీం బాబా,తదితరులు పాల్గొన్నారు.

## కొండా సుస్మిత ఎంట్రీపై ఉత్కంఠ



**వరంగల్ :** కొండా దంపతుల ఎపిసోడ్‌తో వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. సురేఖ, మురళి దంపతుల కుమార్తె కొండా సుష్మితా పటేల్ పొలిటికల్ ఎంట్రీ కూడా చర్చకు దారి తీసింది. గత కొంతకాలంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న సుష్మితా ఇటీవల తన సోషల్ మీడియాలో 'పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి' అని పేర్కొనడం చర్చకు దారితీసింది. ఇది వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలు సృష్టిస్తోంది. కొండా దంపతుల రాజకీయ వారసురాలిగా సుష్మితను రంగంలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా ఆమె పేరు వినిపించింది, పరకాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే చివరి నిమిషంలో ఆ సీటును రేవూరికి కేటాయించడంతో ఆమె వెనక్కి తగ్గింది.వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు చెలరేగుతున్న సమయంలో కొండా సుష్మితా పటేల్ తన ఇన్‌స్టాగ్రామ్ బయోను 'పరకాల ఆస్పిరెంట్' (పరకాల టికెట్ ఆశిస్తున్నాను) అని అప్‌డేట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మె?దలైంది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొండా దంపతులపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇది వరకే వివరణ ఇచ్చిన కొండా మురళీ తాజాగా.. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ లిఖితపూర్వకంగా వివరణ అందజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ కూతురి రాజకీయ ఎంట్రీపై కొండా దంపతులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తమ కూతురు ఆలోచనను తాము కాదనలేమని అన్నారు. తనలో ప్రవహించేది తమ రక్తం కాబట్టి.. వారసత్వం కొనసాగుతుందని అన్నారు.తన రాజకీయ భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. అయితే, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో దానికి కట్టుబడి ఉంటామని ఆమె తెలిపారు. మరోవైపు కొండా మురళి మాత్రం కొంత భిన్నంగా స్పందించారు. తన కూతురు ఎక్కడి నుంచి పోటీ చేయడం లేదని చెప్పారు. ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోలా ఉంటుందని.. తన కూతురు తొందరపడి అన్నదో.. ఆలోచించి అన్నదో తనకైతే తెలియదని అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం వరంగల్ పాలిటిక్స్‌లో హాట్ టాఫిక్‌గా మారాయి. ఆమె పొలిటికల్ ఎంట్రీపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.





# అతడి మాటల్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు

తన మాటలు, చేతలతో కాంట్రవర్సీలకు కేరాఫ్ అయిన విజయ్ దేవరకొండ ప్రస్తుతం చాలా సైలెంట్ అయిపోయాడు. మరో 15 రోజుల్లో ఇతడు నటించిన 'కింగ్డమ్' సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నెమ్మదిగా ప్రమోషన్లు మొదలుపెట్టారు. నిర్మాత నాగవంశీ లేటెస్ట్‌గా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. చిత్ర విశేషాలతో పాటు విజయ్ దేవరకొండని నెటిజన్లు టార్గెట్ చేయడం గురించి కూడా మాట్లాడారు. కారణం లేకుండానే అలా చేస్తున్నారని తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు. 'విజయ్ దేవరకొండని అందరూ తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. అలానే కారణం లేకుండా అతడిని ఎందుకు టార్గెట్ చేస్తున్నారో నాకు అర్థం కావట్లేదు. 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్?లో కావొచ్చు, రీసెంట్‌గా బాలీవుడ్ ఇంటర్వ్యూలో కావొచ్చు.. అతడు మాట్లాడింది వేరే అర్థం వచ్చేలా మార్చేస్తున్నారు' అని నాగవంశీ చెప్పుకొచ్చాడు. విజయ్ దేవరకొండ విషయానికొస్తే కెరీర్ ప్రారంభంలో పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి, గీతగోవిందం తదితర సినిమాలతో సక్సెస్ అందుకున్నాడు. దీంతో తర్వాత సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లలో ఆటిట్యూడ్‌తో మాట్లాడేవాడు. ఈ విషయమై సోషల్ మీడియాలో గట్టిగానే ట్రోల్స్ వచ్చేవి. అందుకు తగ్గట్లు గత కొన్నేళ్లుగా ఇతడు చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాయి. మరీ ముఖ్యంగా గత రెండు చిత్రాలు లైగర్, ఫ్యామిలీ స్టార్ అయితే ఘోరమైన రిజల్ట్ అందుకున్నాయి. అందుకే ఇప్పుడు విజయ్ పూర్తిగా సైలెంట్ అయిపోయాడు. హిట్ కొట్టిన తర్వాత మాట్లాడుదాం అనుకుంటున్నారు. 'కింగ్డమ్'.. జూలై 31న థియేటర్లలోకి రానుంది. మరోవైపు రాహుల్ సంక్రిత్యాన్ తోఓ సినిమా, దిల్ రాజు నిర్మాణంలో 'రౌడీ జనార్ధన్' అని మరో మూవీ విజయ్ దేవరకొండ చేస్తున్నాడు. ఈ మూడు కూడా సక్సెస్ అయితేనే విజయ్ కెరీర్ పరంగా నిలబడతాడు. లేదంటే మాత్రం రేసులో వెనకబడిపోతాడు.

# గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి



# ఆర్ఆర్ఆర్ చూసి.. 'వీళ్లతోనేనా నేను యాక్ట్ చేసింది' అని ఫీలయ్యా



జెనీలియా..ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్. ఆమె కోసమే సినిమాకు వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. బాయ్స్, సత్యం, బొమ్మరిల్లు, హ్యాపీ, రెడీ, ఢీ చిత్రాలు సూపర్ హిట్‌గా నిలవడంలో జెనీలియా కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా బొమ్మరిల్లు బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటే కారణం.. హాసిని పాత్రలో జెనీలియా కనబర్చిన నటననే. ఇప్పటికీ జెనీలియా అనగానే అందరికి హాసిని పాత్రే గుర్తొస్తుంది. ఆ ఒక్క సినిమాతో జెనీలియా స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ఆ తర్వాత ఎన్టీఆర్, బన్నీ, రామ్ చరణ్, రామ్ పోతినేని..ఇలా అప్పటి యంగ్ హీరోలందరితోనూ నటించింది. కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకొని సినిమాలకు దూరమైంది. దాదాపు పదమూడేళ్ల తర్వాత మళ్లీ తెలుగు తెరపై కనిపించబోతుంది ఈ అల్లరి బ్యూటీ. ప్రముఖ వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా నటిస్తున్న తొలి సినిమా 'జూనియర్'లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా జెనీలియా మీడియాతో మాట్లాడుతూ.. టాలీవుడ్ స్టార్ హీరోలైన ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్‌లపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వారితో కలిసి నటించినప్పుడు ఇంత గొప్ప స్టార్స్ అవుతారని ఊహించలేదని చెబుతోంది. ఇప్పుడు వాళ్లను స్టార్ హీరోలుగా చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఆర్ఆర్ఆర్ సినిమాలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లను చూసి.. 'వీళ్లతోనేనా నేను నటించాను' అనుకున్నా. ఎన్టీఆర్ చాలా గొప్ప నటుడు అని ఎప్పుడు చెబుతుంటాను. నిజంగా ఆయన సినిమా ఇండస్ట్రీకి ఒక వరం అని చెప్పాలి. మూడు పేజీల డైలాగుని కూడా సింగిల్ టేక్‌లో చెబుతుంటాడు. రామ్ చరణ్ అమెజింగ్. అతనితో కలిసి ఆరెంజ్ సినిమా చేశాను. ఆర్ఆర్ఆర్‌లో ఆయన ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఇక అల్లు అర్జున్.. చాలా ఎనర్జిటిక్ పర్సన్. హ్యాపీ సినిమా షూటింగ్ సమయంలో ఆయన చాలా హుషారుగా ఉండేవాడు. ఇప్పుడు వీరందరిని పాన్ ఇండియా స్టార్స్‌గా చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది' అని జెనీలియా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల మరణించిన కోటా శ్రీనివాస్‌రావు గురించి మాట్లాడుతూ.. 'ఆయన గొప్ప నటుడు. బొమ్మరిల్లు సినిమా షూటింగ్ సమయంలో ఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. ఎలా నటించాలో చెప్పేవారు. ఆయనతో కలిసి రెడీ కూడా చేశాను. ఆయన మరణవార్త వినగానే దిగ్భ్రాంతికి గురయ్యాను. అంతగొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడం నా అదృష్టం' అని జెనీలియా చెప్పింది.

## వార్2లో ఆ సీన్‌కి బొమ్మ చిరిగిపోవడం ఖాయమట.. నాగ వంశీ కామెంట్స్‌కి అంచనాలు పీక్స్‌కి

ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే లక్ష్యంతో యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న భారీ మల్టీ స్టారర్ చిత్రం వార్ 2. ఇప్పుడు ఈ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి తాజా వివరాలు సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తి కాగా, టీజర్ విడుదల తరువాత కొంత మేర నెగెటివ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ ముమ్మరంగా మొదలవకపోవడం కూడా అభిమానుల్లో నిరాశ కలిగించింది. తాజాగా ఈ సినిమాను తెలుగులో విడుదల చేయనున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ చేసిన కామెంట్లు మళ్లీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఇంట్రడక్షన్ సీన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఆ సీన్ బాగా వచ్చింది. స్క్రీన్ చిరిగిపోతుంది!" అంటూ ఎన్టీఆర్ మాస్ ఎంట్రీపై భారీ క్రేజ్‌ను క్రియేట్ చేశారు. అభిమానులు ఆ సీన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతేకాదు, ఈ సినిమా రైట్స్ ఎందుకు దక్కించుకున్నారనే ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానం మరింత ఆసక్తికరంగా ఉంది. "హృతిక్ – ఎన్టీఆర్ స్క్రీన్ షేర్ చేసుకుంటారనే ఆలోచనే నాకు బేస్. వారిద్దరి మధ్య వార్ ఎలా ఉంటుందో చూడాలని ఈ సినిమాను తీసుకున్నాను అని నాగవంశీ వెల్లడించారు. ఈ సినిమాకు 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,